Regd N. H.45 Estd: 1925
GOLKONDA PATRIKA: HYDERABAD

సంపుటి: 8 సంచిక: 217
4 పేజీలు : వెల 0-1-0
హైదరాబాద్: గురువారం
15—9—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోల్కొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ;

15-9-55

అధికారభాషా కమిషన్

త్వరలోనే పర్యటన ప్రారంభం

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 14

బి. జి. ఖేర్ నాయకత్వాన అధికారభాషా కమిషన్ అక్టోబర్ మొదటివారంలో దేశవ్యాప్త పర్యటనను ఆరంభిస్తుంది.

కమిషన్ మొదట రాజకోట్, అహమదాబాద్, పూనా, నాగపూర్ పర్యటిస్తుంది. తర్వాత దేశపు మిగతా భాగాలకు వెళ్ళుతుంది.

(యు. పి. ఐ.)

రెండవ ప్రణాళిక కాలంలో వైద్య, ఆరోగ్య సదుపాయాలు

రైల్వే పరిపాలనలో అవినీతి నిర్మూలన

అవినీతి విచారణ సంఘ సిఫారసుల దృష్ట్యా కేంద్రం తీసుకొనే చర్యలు

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 14

రైల్వే పరిపాలనలో అవినీతిని లంచగొండితనాన్ని తొలగించుటకుటికెట్లులేకుండా ప్రయాణించే వారిని నిరోధించుటకు భారతప్రభుత్వం తగు చర్యలతీసుకొనగలదు.

రైల్వే అవినీతి విచారణా సంఘం చేసిన సిఫారసుల దృష్ట్యా ప్రభుత్వం ఈచర్యల తీసుకొంటున్నది. ఈకమిటీ చేసిన 152 సిఫారసులలో 59 ని రైల్వే మంత్రాంగం ఆమోదించినది. మిగతా సిఫారసుల ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తున్నది.

ప్రతిజిల్లా మరియు డివిజనల్ హెడ్ క్వార్టర్స్‌లో రైల్వేలతో సంబంధం కల ప్రజాప్రయోజనకర అన్నివిషయాల దర్శించే అధికారులతో సలహా కమిటీలు రైల్వేమంత్రాంగం ఏర్పరచగలదు. ఇట్టి కమిటీలు ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలలో గూడా ఏర్పరచబడగలవు.

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ మరియు ఇతర యూనియన్లు స్వతంత్ర భారతంలో అవినీతి స్వతంత్ర భారతంలో నిర్వహించవలసిన పాత్రనుగూర్చి ప్రభుత్వం తగిన ఆదేశాలిస్తున్నది. ఈ యూనియన్లు అవినీతిచర్యలకు దిగే తమ సభ్యుల సభ్యత్వాన్ని రద్దుచేయడం ఇతరచర్యల తీసుకొనడం జరుగుతుంది.

సైనికచర్య తీసుకున్నా తప్పులేదు

గోవా సమస్యపై ఆస్ట్రేలియా సోషలిస్టు నాయకురాలి అభిప్రాయం

హైదరాబాద్, సెప్టెం 14

"పోర్చుగల్ అధీనంలో ఉన్న గోవాను విముక్తం చేయడానికై ఇండియా ఏ చర్యలు తీసుకున్నా తీసుకోవచ్చు" అని నేడిక్కడకువచ్చిన ఆస్ట్రేలియా సోషలిస్టు నాయకురాలు జెన్నీ స్ట్రైనర్ అభిప్రాయాన్ని వెల్లడించింది.

భారత ప్రభుత్వం తన కర్తవ్యమును, ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని ఆధారపరచుకొని గోవాపై సైనిక చర్యలు తీసుకోడానికి నిరాకరిస్తున్నది. గాని ఇటువంటి సమస్య మరే ప్రభుత్వానికైనా ఎదురైతే తప్పకుండా సైన్యాన్ని నడిపి ఉండేది అని ఆమె పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నది.

అన్ని ఐరోపీయరాజ్యాలూ గోవా పట్ల ఇండియా హక్కును సమర్థిస్తున్నాయనీ ఆస్ట్రేలియా పత్రికలు ఇండియా భూభాగమైన గోవాను నిలుపుకోడానికి పోర్చుగల్‌కు హక్కులేదని తరుచు వ్రాస్తున్నాయనీ ఆమె పేర్కొన్నది, ఆసియా ఆఫ్రికాల్లో ఇంకా కాలనీలను ఉంచుకొన్న కొన్ని దేశాలు మాత్రం పోర్చుగల్‌ను బలపరుస్తున్నట్లుకూడా ఆమె అన్నది.

ఆంధ్ర మద్రాసు సరిహద్దు సమస్య

ఫజులీ కమీషన్ సిఫార్సులు తెలిసినతర్వాత చర్చలు

కర్నూలు, సెప్టెం 14

ఆంధ్రప్రభుత్వం సరిహద్దుప్రాంతాలపై మద్రాసుప్రభుత్వంతో నవంబరు మాసారంభంలో చర్చలు జరపడానికి అంగీకరించినదని, అంతకు ముందుగా చర్చలు ప్రారంభించడానికి నిరాకరించినదని తెలుస్తున్నది.

దీనికి కారణం నవంబరు నాటికి రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ సిఫార్సులు వెల్లడిఅయ్యే అవకాశం ఉండటం, వివిధరాష్ట్రాల ఎల్లలు స్పష్టపడే అవకాశం ఉండడం అని తెలుస్తున్నది.

గోదావరి వరదలు

పోలవరంమునిగిపోతున్న వైనం

కొవ్వూరు, సెప్టెం 13

గోదావరి వరదనీరు పోలవరంలో ప్రవేశించినది. ఫలితంగా అనేకయింట్లుమునిగిపోయినవి. నీరుమొత్తం పట్టడాన్ని ముందిస్తే అట్లున్నదిరాశాలీయవలసిందిగా ప్రజలకు హెచ్చరిక చేయబడింది.

నిన్న మధ్యాహ్నానికే గోదావరి, పట్టిసీమ కొవ్వూరిలో 62.9 అడుగుల నందుకొంది. ఇది గత 24 గంటలలో 1.4 అడుగుల పెరుగుదలను సూచిస్తున్నది. ధవళేశ్వరం ఆనకట్టవద్ద కూడ నదీమట్టం ఒకఅడుగు పెరిగింది.

పాతపట్టిసీమవద్ద కొవ్వాడ కొండ పట్ట మరింత గట్టిగా వేయబడింది.

రాజమండ్రిలో

రాజమండ్రిలో వరదమట్టం రైల్వే వంతెనవద్ద 49 అడుగుల 2 అంగుళాలుంది.

రాష్ట్రఅసెంబ్లీకి కోరంబెల్లు

హైదరాబాద్, సెప్టెం 14

రాష్ట్రఅసెంబ్లీ యొక్క నేటి సాయంసమావేశంలో సభ్యులు తగినంతమంది లేకపోవడంవల్ల కోరం బెల్‌ను మోగించవలసి వచ్చినది.

అనపట్ల లక్ష్మీనరసింహారెడ్డి (సి. డి. ఎఫ్) కార్పొరేషన్ బిల్లుపై మాట్లాడుతుండగా తగినంతమంది సభ్యులు లేకపోవడాన్ని గమనించి పి. ఎస్. పి. సభ్యుడు బచ్చ రామయ్య చైర్‌దృష్టికి తెచ్చారు. (ఈ సమయంలో మొత్తం 174 సభ్యులకు 10 మంది మాత్రమే కలరు.)

అధ్యక్ష స్థానంలో ఉన్న మాసూమా బేగం కోరంబెల్‌ను మోగించగా లాబీలలో ఉన్న సభ్యులు లోలోపలివచ్చి తమ సీట్లపై కూర్చున్నారు.

(యు- పి- ఐ)

ఇల్లుకూలి నలుగురి మరణం

వర్ధన్, సెప్టెం 14

వర్షాలకు బాగానానిపోయివున్న ఒక ఇట్టియిల్లు కూలిపోగా అందుగల నలుగురు కుటుంబసభ్యులు—ఇల్లీ, ముగ్గురుపిల్లలు- విషాద మరణానికి పాల్పడినారు.

శుభ్రపరిచేపనిలో 8 వతరగతి

శుభ్రపరిచేపని, సెప్టెంబర్ 14

ఖమ్మం తాలూకాలోని శుభ్రపరిచే గ్రామం మాధ్యమిక పాఠశాలలో 8 వ తరగతిని తెరచుటకు విద్యాశాఖ అనుమతి ఇచ్చినదని, ఈ తరగతిలో చేరదలచు విద్యార్థులు వెంటనే చేరవలెనని గ్రామ విద్యాకమిటీ తెలుపుచున్నది.

(స్వ-వి)

అసెంబ్లీలో ప్రజారోగ్య మంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 14

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో కుష్ఠు, క్షయ మొదలగు దీర్ఘవ్యాధుల నిరోధానికి ప్రజారోగ్య రక్షణకు రాష్ట్రంలో తీసుకొన బడబోయే చర్యలకు అసెంబ్లీలో మంత్రి మెహదీనవాజ్‌జంగ్ సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ వివరించారు. జిల్లా కేంద్రాలలోని ఆస్పత్రులలో 12 వందల పడకలు హెచ్చింపబడగలవని, టి-బి వ్యతిరేక శిక్షణ కేంద్రం ఏర్పరచబడగలదని క్రొత్తగా 60 కుష్ఠు నిరోధక యూనిట్లు ఏర్పరచబడగలవని తెలిపారు వీరు.

ఇంకా వీరు రు. 4.94 లక్షల వ్యయంతో గ్రామాలకు 790 మందుల పెట్టెలు సరఫరా చేయబడగలవు. గ్రామాలకు వైద్య సౌకర్యాలు విస్తృత పరచబడగలవని వివరించారు.

రు. 4 లక్షలు విలువచేసే విద్యుత్ కొంత రేడియం ఎలక్ట్రిక్ యంత్రపరికరాలను హైదరాబాద్‌లో రేడియం మరియు కేన్సర్ ఆస్పత్రి స్థాపించుటకై భారత సాంఘిక సేవా మహాసభ హైదరాబాద్‌శాఖ విరాళంగా ఇచ్చినదని అసెంబ్లీ ప్రశ్నోత్తరాలనడుమలో వీరు ప్రజారోగ్యమంత్రి నవాబ్ మొహదీనవాజ్‌జంగ్ తెలిపారు.

ఈ ఆస్పత్రి గత ఆగస్టు 15వ తేదీన తెరవబడినది. దానిలో యంత్రసామాగ్రి అమర్చుట పూర్తి అయిన వెంటనే రోగులు చికిత్సకై చేర్చుకొనబడగలరు. ఇప్పటివరకు అడ్మిషన్‌లిస్టులో 64 మంది రోగులు ఉన్నారు. ఈ ఆస్పత్రి 270 బెడ్‌లకై ఆధునికపరచబడినది. ఇందువరకు 500 మిల్లిగ్రామ్ రేడియం సమకూర్చబడినది.

ఆరోగ్యమంత్రి ఇంకొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఒక వేయి జనాభా గల గ్రామాలకు 1531 మందుల పెట్టెలు సరఫరా చేయబడినవని, ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో 730 గ్రామ మందుపెట్టెలు రు. 4.94 లక్షల వ్యయంతో అయిదేండ్లకాలంగా సరఫరా చేయుటకు ఒక స్కీము చేర్చబడినదని తెలిపారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో 60 కుష్ఠు నిరోధక యూనిట్లు ఏర్పరచబడగలవు. కుష్ఠునిరోధక కార్యక్రమాలు చేపట్టబడగలవు.

రెండవ పంచవర్ష ప్రణాళిక క్షయ నిరోధానికై తీసుకొనబడబోయేచర్యల ప్రస్తావిస్తూ అన్ని జిల్లాలలోని ఆస్పత్రులలో 12 వందల పడకలుహెచ్చింపబడగలవని క్షయరోగుల కృషిదాకి శ్వాసీకము విస్తృత పరచబడగలదనిజిల్లా ప్రధాన స్థానాలలో 13 జి. బి. క్లినిక్‌లు ఏర్పరచబడగలవని ఒక జి. బి. వ్యతిరేక శిక్షణ కేంద్రం ఒక పునరావాస కేంద్రం హైదరాబాద్ నగరంలో ఏర్పరచబడగలవని వీరు సూచించారు.

రాష్ట్ర సర్వీసులోగల అందరు డాక్టర్లకు ప్రసూతి శిక్షణ ఇవ్వబడినదని వీరుగాక 23 స్పెషలిస్టులు సూడా రాష్ట్రసేవలో ఉన్నారని ఆరోగ్యమంత్రి తెలిపారు.

ఎన్నికల మంత్రి కె. వి. రంగారెడ్డిగారు నారాయణగూడాలోగల రెండు సారాబట్టీలలో ఒకటి సెప్టెంబర్ 1వ తేదీన మూసివేయబడినదని ఇప్పుడు రెండు సారా బట్టీలుమాత్రమే కలవని ఒకటి నారాయణగూడాలోను ఇంకొకటి కామారెడ్డిలోను ఉన్నదని ఒక సభ్యుడు వేసిన ప్రశ్నకుసమాధానమిచ్చారు. వీటిని మూసివేసే ప్రశ్న ప్రస్తుతానికి లేదు. ప్రభుత్వం సారా బట్టీని మూయుటవల్ల దొంగ సారా బట్టీలు పెరగగలవని తలచవలసిన అవసరంలేదని ప్రభుత్వం దొంగసారా తయారీని నిరోధించుటకు తగుచర్యల తీసుకొంటూనే ఉన్నదని తెలిపారు వీరు.

ఇంకొక ప్రశ్నకు సమాధానమిస్తూ వరంగల్ కల్లుగీత సహకార సొసైటికి ఎన్నికల కాంట్రాక్టు ఇవ్వకపోవడానికి కారణం దీనికి తగిన ఆర్థిక స్తోమత కాంట్రాక్టును నిర్వహించేశక్తి లేకపోవడమేనని ఇక్కడి కాంట్రాక్టు విలువ తొమ్మిది లక్షల రూపాయలు ఉండేసరి ప్రభుత్వంవారికి కాంట్రాక్టు ఇచ్చిన అధికంగా నష్టపడి పోవలసి వచ్చినది అందువల్ల బహిరంగవేలంలో పాల్గొనవలసినదిగా సొసైటికి సలహా ఇవ్వబడినదని పేర్కొన్నారు.

1954-55లో నల్లగొండ జిల్లాలో నెంబర్ వేయబడిన చెట్లను గీసినందుకుగాను 424 కాంట్రాక్టర్లపై చట్టరీత్యా దస్యు తీసుకొనబడి జరిమానాలు రూపంలో రు. 44533 వసూలు చేయబడినవని అన్నారు.

(యు.పి.ఐ, ఎ-ఎన్-ఎస్)

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు సెప్టెం 14	
ప్రారంభం	33.16
ముగింపు	33,20

గండి పూడ్చబోయి వరదలో ముగ్గురి దుర్మరణం

కటక్, సెప్టెం 14

జాలి అనే గ్రామాన్ని ముంచెత్తుతున్న వరదలను నిరోధించడానికి ముగ్గురు గ్రామస్థులు ధైర్యంతోగండికి అడ్డుమీదికి తమ ప్రాణాలను కోల్పోయిన ఉదంతం నేడు తెలియవచ్చింది.

కట్టకు గండిపడి నీరు గ్రామంలోకి వస్తుండగా ఇసుకబస్తాలు, చెట్ల మొదళ్ళు వేసి గండి పూడ్చేందుకు గ్రామస్థులు ప్రయత్నించారు. కాని గండి విస్తృతమయ్యేసరికి గ్రామస్థులందరూ పారిపోయారు. ఒక్క ముగ్గురు మాత్రం గండి కడ్డం నిలిచారు. కాని వరదలు ముంచుకువచ్చి వారు కొట్టుకు పోయారు.

ఒక తల్లి చేతిలోని కారణి ఒక శిశువు వరదల్లో కొట్టుకుపోయిన విషాదోదంతం కూడా వందపాంతం గ్రామస్థులు తెలియవచ్చింది.

పేజీల బట్టి ప్రతికల ధర నిర్ణయం

ప్రభుత్వం ఈసిఫారసు అమలుపరచి చూడగలదని కేస్కార్ ప్రకటన

కొత్తఢిల్లీ, సెప్టెంబర్ 14

పేజీలబట్టి పత్రికలధరలు ఉండవలెననే ప్రెస్‌కమిషన్ సిఫారసుల ప్రభుత్వం ఆమోదించినదని దాని రాష్ట్రసభలో సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి డాక్టర్ కేస్కార్ నేడు వెల్లడిచేశారు.

వీరి ప్రకటనపై సభలో కరతాళధ్వనులు రేగినవి.

పార్లమెంటు ప్రస్తుతసమావేశంలోనే వారము పదిరోజుల్లోగా వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యోగపరిస్థితులగూర్చి ఒక బిల్లు ప్రవేశ పెట్టబడగలదని డాక్టర్ కేస్కార్ తెలిపారు.

ఈ బిల్లులో వర్కింగ్‌జర్నలిస్టుల కనీస వేతనాల ప్రస్తావన ఉండగలదని నూచించారు వీరు. పేజీల బట్టి పత్రికల ధరలగూర్చి ఈప్రతిపాదన అమలులో ఎలాఉండగలదో, దీనివల్ల చిన్న మరియు ప్రాంతీయ భాషా పత్రికలకు ఎట్టి లాభం కలుగగలదో చూడవలసున్నామని అన్నారు కేస్కార. "ప్రెస్‌కమీషన్ పేజీలబట్టి ధరల నిర్ణయించవలెనని అనడంలో ప్రత్యేక షెడ్యూలును ఏదీ సూచించలేదు. ఈషెడ్యూలును ఇప్పుడు సిద్ధం చేయవలసిఉన్నది. ఇది సులభమైన పనిగాదు" అని పేర్కొన్నారు సమాచారమంత్రి.

"ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలన్న సిఫారసును ప్రభుత్వం ఆమోదిస్తున్నది. పెద్దకమీషనుల దృష్ట్యా ఇట్టి కౌన్సిల్ ఏర్పాటుఅత్యవసరంగూడా నది. దీనిని ఎంతలనిర్మాణం చేయాలనేదాని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ విషయమై సభ్యులు ఇచ్చే సలహాలు ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించగలదు."

రాజ్యసభలో ప్రెస్‌కమిషన్ విదేశాలపై రెండుగంటలపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీకేస్కార్ ప్రభుత్వం అనవసరము సమంజసము అనుకొనే సిఫారసులూర్చి తగుచర్యలతీసుకొనగలదని ప్రభుత్వ విధానాన్నిజర్నలిస్టులు మరియు దేశీయులు ఎట్టిదో చర్చించుకొనవలసిగా అనిఅన్నారు. ప్రెస్‌కమిషన్ సిఫారసుల చేసినది కాపున వాటిని బట్టి ప్రభుత్వంఆమోదించవలెననడం సరికాదని ఇందుప్రభుత్వానికి ప్రత్యక్షంగా సంబంధించినవి కొన్ని సిఫారసులు మాత్రమేనని అన్నారు.

(యు.పి.ఐ.)

"శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలి"

విద్యార్థులకు పి. సి. సి. అధ్యక్షుని సలహా

హైదరాబాద్, సెప్టెం 14

జి. వి. కృష్ణారావు, జి. వి. కనకసుబ్బయ్యలకు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి పరిష్కరించుకొనవలెనని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు జె. వి. నరసింగరావుగారు ఇంటర్‌మీడియట్ సైన్సు కళాశాల విద్యార్థులను ఘనుడుకు (పౌరంధోత్సవంచేస్తూ పేర్కొనారు.

శ్రీ నరసింగరావుగారు విద్యార్థులు ప్రజాస్వామ్య తత్వాన్ని అలవరచుకొనవలెనని ప్రజాస్వామిక భావం అభివృద్ధి పొందనిది ప్రజాస్వామ్య పరిపాలనం అనునది మనుగడ సాగించలేదని అభిప్రాయ పడినారు. ఈ సమావేశంలో, "ఇతరుల అభిప్రాయాల సరిగా అవగాహన చేసుకొనడం మెజారిటీనిర్ణయానికి కట్టుబడి వ్యవహరించడమే ప్రజాస్వామ్య తత్వంలోని ముఖ్యాంశం. వ్యక్తిప్రయోజనాలు నమస్తి అభిప్రాయానికి అనుసరణగా సరిదిద్దుకొనినదిమనం విధానిని సాధింపవలెను" అని అన్నారువీరు.

శ్రీ నరసింగరావుగారు ఇంకాఇలా తెలిపారు:—

"పైన్నుతుఅభ్యసనస్తున్న విద్యార్థులు జీవితసమస్యలనూడా శాస్త్రీయదృక్పథంతో ఆలోచించేతత్వాన్ని అభివృద్ధి చేసుకొనవలెను. ప్రకృతి విజ్ఞానానికి సంబంధించిన శాస్త్ర వికాసతత్వాలు గ్రహించడంవల్ల దృక్పథాన్ని విశాలం చేసుకొనవలెను. దేశం శాస్త్రీయంగా అభివృద్ధిని సాధించిననే నేడు అంటరాని వారిపట్ల జారిత్రాన్ని కూర్చి ఆక్రందనాలు మరుమాయం కాగలవు. సాంకేతిక విద్యను పొందినవారు తగినంత లేకపోవడంవల్ల జాతిని కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి దీయడం సాధ్యం కావడంలేదు. ఇట్టి కొరతను సైన్సు కళాశాలలు పూర్తిచేయవలెను."

"మనకు జాతీయోద్యమించిన ఆశయాలు మరవకూడదు. ఉన్నతమైన ఆశయాలకలిగి ఉండాలి. అనవసరమైన పొందడంకన్నా అల్పమైన ఆశయాలు కలిగిఉండటమే దోషం. విద్యార్థులు తమ గుణశీలాల అభివృద్ధి చేసుకొనవలెను." (ఎ- ఎన్- ఎస్)

డాక్టరుకు టెలివిజన్ సంబంధం

ఫిలడెల్ఫియా, సెప్టెం 13

విడుదుండి 15 సంవత్సరాలలోగా ప్రపంచంలోని డాక్టర్లను టెలివిజన్ ద్వారానన్నహీలుపరచడానికి ఒక పెద్ద క్లినిక్‌ను ఏర్పాటుచేసే ప్రయత్నాన్ని ఇలక్ట్రానిక్స్ మరియు టెలివిజన్ కన్సల్టెంట్ డా॥ ఆల్ఫ్రెడ్ గోల్డ్‌స్మిత్ చేస్తున్నారు.

అంతర్జాతీయ శస్త్రవైద్యుల అమెరికా, కెనడా విభాగాల 20వ వార్షికసమావేశంలో మాట్లాడుతున్న డా॥ గోల్డ్‌స్మిత్ ఇలాఅన్నారు.

నాటకప్రదర్శన

రెడ్డి యువజన సంఘ ఆధ్వర్యమున, 16, సెప్టెంబర్ శుక్రవారమునాడు రెడ్డి వనితి గృహములో నాటకము (స్వార్థము) మరియు వినోద కార్యక్రమము యేర్పాటుచేయబడినది.

డా॥ ఎ. ఎస్. రామలింగం, అపూర్వహాస్యమును ప్రదర్శించువారు. "లాలాగూడ"

శ్రీ. గోవిందరాజులు- టి. సి కాచిగూడ: తమ కంఠధ్వనితో వివిధములైన, వాస్యములు వినిపింతురు.

ప్రవేశము, టికట్లద్వారా యుండును-

వివరములు- 1-2-3 రూపాయిలు

టికట్లు, రెడ్డి వనితిగృహములో లభించును.

ఇట్లు

టి. రామచంద్రారెడ్డి

రెడ్డియువజన సంఘ కార్యదర్శి.

చిన్నదేశాలు శాంతి, సమస్యలతో జీవించే మార్గం

అగ్రరాజ్యాలు నిరాయుధీకరణ చేయడమేనని ఆస్ట్రియా సోషలిస్టు నాయకురాలి ఉద్ఘాటన

హైదరాబాద్, సెప్టెం 14

ఆస్ట్రియా సోషలిస్టు నాయకురాలు మిసెస్ జెన్నీ స్ట్రైనర్ ఆక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుచు చిన్న దేశాలు అగ్రరాజ్యాలదే నలిపోకుండా నిరంతరశాంతి, సహకారాలతో జీవించడానికి ఏకైక మార్గం అమెరికా రష్యాలు పరిపూర్ణంగా నిరాయుధీకరణ అమలు జరపడమని అన్నది.

స్వంత ఖర్చుతో భారత దేశంలో పర్యటిస్తున్న మిసెస్ స్ట్రైనర్ ఆస్ట్రియా నుండి వైనాన్ని ఉపసంహరించుకోవడం వలన ఆస్ట్రియా చాల నష్టపోయినా ఉభయఅగ్రరాజ్యాల మధ్య యుద్ధం సంభవిస్తే ఏమి జరుగుతుందో చెప్పలేదున్నది. తనదేశం, ఇతరచిన్నదేశాల విషయమై అగ్రరాజ్యాలు ఎన్నడూ ఆలోచించలేదు. ఆస్ట్రియా సోషలిస్టు నాయకురాలు అన్నది.

ఆస్ట్రియా సోషలిస్టు పార్టీ ఉద్యమం దినదిన ప్రవర్ధమానంగా కొనసాగుతున్నదని ఆమెఅన్నది. పట్టణ ప్రాంతాలలో సోషలిస్టులకు అధికబలం వుంది. కాని గ్రామీణ ప్రాంతాలలో చర్చిప్రభావం వలన కన్సర్వేటివ్‌లకు యింకనూ ప్రాబల్యం వుంది. దీనికి ఒక కారణం రైతులకు నమ్మకం సంపన్నలేకపోవడం. అక్కడ కన్సర్వేటివ్‌లు, సోషలిస్టులు మినహాయించి ప్రధాన కన్సర్వేటివ్ పక్షానికి చెందినవారుగా అనేక వ్యవహారాలు మరి సోషలిస్టు.

ఉదా॥, నూనె విక్రయదారులు, ఎగుమతులు, మెటల్ పరిశ్రమలు, పెద్దపరిశ్రమలన్నీ ప్రభుత్వ ఆధీనంలో గలవు. కాని మొత్తం వ్యాపారంలో పైచేయి రావడానికి సంబంధించింది. ఎగుమతులకు చాలపెద్ద ఎత్తున మార్కెట్ వుంది. ఆస్ట్రియా సోషలిస్టులకు లేదు. నలభైకి నష్టాలు కారణ చాలవుంది. ప్రభుత్వ అధీనంలోగల పరిశ్రమలు మేనేజిమెంటు కమిటీలో కార్మికులకు తగినంత ప్రాముఖ్యత వుంది. పైచేయి పరిశ్రమలలోనూడ అటిపాటి సభ్యత్వంకల్పించబడుతుంది. ఆస్ట్రియాలో ప్రజలలో 35 శాతి పారిశ్రామికరంగంలోను, 30 శాతి వ్యవసాయంలోనూ మిగిలినవారు ఉద్యోగరంగాలలోనూ పనిచేస్తారు. పనివారలకు వారానికి 48 గంటల పని వుంటుంది. కాని వారానికి ఐదు వర్కింగ్‌రోజులతో 44గంటల వారం ఉండాలని సోషలిస్టుల ట్రేడ్ యూనియన్లు కోరుకున్నవి.

రష్యా సైన్యం ఆస్ట్రియాను ఆక్రమించుకొన్నతరువాత జరిపిన దౌర్జన్యాలను వివరిస్తూ విదేశీసైన్యంలో బ్రిటిష్‌వారి ప్రవర్తన చాలనాగరకమైనదని పేర్కొన్నది.

మిసెస్ స్ట్రైనర్ ఆస్ట్రియా సోషలిస్టుపార్టీ ప్రముఖసభ్యురాలు. ట్రేడ్ యూనియన్ మరియు యువజన కార్యకలాపాలలో ఆమె చాల కృషిసల్పుతున్నది. ఆమెభర్త ఆస్ట్రియా పార్లమెంటుసభ్యుడు. అంతర్జాతీయ సోషలిస్టు యూత్‌లీగ్ మాజీ అధ్యక్షుడు.

ఆమె రేపు విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళుతుంది.

ప్రధాని నెహ్రూ కార్మికవిధానం

మిసెస్ స్ట్రైనర్ భారత ప్రధాని నెహ్రూ) కార్మికపక్షాన్ని సమర్థించడంగాక పెట్టుబడిదారులవైపు మొగ్గుతున్నట్లు అన్నది. తనదేశంలో చాలమంచికి శ్రీ నెహ్రూ అంటే విశేషమైన గౌరవం వుంది. కాని తమసోషలిస్టుపార్టీ అధికారపార్టీ (కాంగ్రెసు)ను హర్షించదు. శ్రీ నెహ్రూ స్వాతంత్ర్యకిష్ట మనుష్యుడైనందున ఆయన సోషలిస్టుగా భావించవలసిరాదు. కాని సోషలిస్టులవైపు ఆయన ఏమీ చేయలేదు.

హైదరాబాద్ కార్పొరేషన్ల బిల్లు

60 క్లాజుల ఆమోదం

హైదరాబాద్, సెప్టెం 14

మత, ధర్మ, విద్యా, కార్యాలపై ఉపయోగపడే స్థిరాస్తులపై పన్నుల మాఫీ చేయుటకు సంబంధించిన హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ల బిల్లు యొక్క 20క్లాజులను సుదీర్ఘచర్చ తర్వాత నేడు శాసనసభ ఆమోదించినది. ఈ క్లాజులకు ఎస్. కె. ప్రభుతిపాదించిన సవరణను బిల్లు ప్రతిపాదకులు గోపాల్‌రావు ఎర్రోటే అంగీకరించారు. ఈ సవరణ కిరాయాదాయాపారం లేక వాణిజ్యంవల్ల బిల్డింగులు భూములు లేక వాని భాగాలపై వచ్చు ఆదాయాన్ని కార్పొరేషన్ పన్నులనుండి మినహాయించే నిబంధనను తొలగించుటకు కోరుకున్నది.

నేడు శాసనసభ 61 క్లాజులు అనగా 202 నుండి 231 వరకు స్వల్ప సవరణలతో ఆమోదించినది. రేపు తిరిగి శాసనసభ మిగతా క్లాజుల పరిశీలనను ప్రారంభించవ గలదు.

(యు- పి- ఐ)

చైనాలోని అమెరికన్ల విడుదల

మధ్యవర్తిగా పనిచేయవలసింది గా బ్రిటిష్‌ప్రతినిధికి ఉత్తర్వు

లండన్, సెప్టెం 13

చైనాలోగల 41మంది అమెరికన్ పౌరుల విడుదలవిషయమై అమెరికా, కమ్యూనిస్టు చైనాలకు మధ్యవర్తిగా వ్యవహరించవలసిందిగా బ్రిటిష్‌ప్రభుత్వం పెకింగ్‌లోని తనప్రతినిధి డగ్లస్ మిల్‌కు ఉత్తర్వుదేవినట్లు తెలుస్తున్నది.

బ్రిటిష్‌ప్రతినిధి ప్రయాణఖర్చులు కావలసినవారికి డబ్బుయిచ్చి పెకింగ్‌లోని బ్రిటిష్‌రాయబారి కార్యాలయంతో ప్రత్యక్షసంబంధాన్ని కల్గించుకొనలేని అమెరికనుల విషయమై చైనాఅధికారులమండి సమాచారాన్ని సేకరిస్తారు.

ఉభయదేశాలలోని పౌరులవిడుదలవిషయమయి శనివారంనాడు జెనీవాలో చైనాఅమెరికా ప్రతినిధులు ఒడంబడిక చేసుకొన్నతర్వాత వీరికు ఈఉత్తర్వులు యివ్వబడినవి.

పి. ఎస్. పి. ఎమ్. ఎల్. ఎ లలో చీలికలు

కేంద్ర పి-ఎస్-పి పట్ల ఏడుగురి విశ్వాస ప్రకటన

హైద్రాబాద్, సెప్టెం 13

హైద్రాబాద్ అసెంబ్లీయొక్క ఏడుగురు ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో పి-ఎస్-పి కేంద్ర కార్యవర్గంపట్ల తమ విశ్వాసాన్ని ప్రకటించారు.

ఇటీవల చీలిపోతున్న సభ్యుల విమర్శించారు. మద్రాస్‌లో జరిగిన ప్రాంతీయ మహానభలో పాల్గొన్న వారి దర్యాప్తు ఖండించారు. ఈ ప్రకటనపై సంతకం చేసినవారు ఎమ్. రామ్ రెడ్డి, ఎమ్. బుచ్చయ్య, విశ్వనాథరావు గోరె, కె. రాజమల్లు, టి. నాగయ్య, టి. కంగారాం, కె. వెంకటేశం.

ప్రస్తుత వివాదంలో అసెంబ్లీలోని ప్రజా సోషలిస్టుపార్టీయొక్క పదకొండుమంది సభ్యులు చీలారు. ముగ్గురు సభ్యులు రామ్‌మనోహర్ లోహియాను అలపరుస్తున్నారు. ఒక సభ్యుడు శ్రీగోపిశెట్టి కంగారెడ్డిహత్యకేసు సందర్భంలో జుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. (యు-పి-ఐ)

బలవర్ధక ఔషధం ఎవరికి కావాలి?

ఎవరు ఆరోగ్యవంతులయ్యేదానిని శాశ్వతముగా ఎప్పటికీ అనుభవించగోరుచున్నారో

* ఎవరు కోలుకొంటూ ఆరోగ్య విశేషపూర్ణ ప్రవాహమున ఓలలాడుటకు శక్తిలేకుండాఉన్నారో

మానవదేహ మొకయంత్రము వంటిది దానికంటె

ఆవిరి, నేతి, గ్రీజ్‌అనేవి అనులలో ఉన్న యంత్రానికి అవశ్యకములు అట్లే కఫవాత, పిత్తములు స్వస్థుడైన మానవుని దేహమునకు అవశ్యకములు.

జీవితము వీటి అన్నిటి సమభాగ సమ్మేళనము.

దీనిలోపమే అస్వస్థత- వ్యాధి.

ఈ అస్వస్థతను, వ్యాధిని అనవరించి వచ్చే అరిష్టముల నెవరు దోహించగలరు

నవరత్నకల్ప

ఇది వజ్ర, వైడూర్య, గోమేధిక, ఇంద్రనీల, పుష్యరాగ, మరకత, మాణిక్య, ప్రవాళ, మౌక్తికములను తొమ్మిది అమూల్యరత్నముల సంపుటి.

ఇది ఆదర్శమైన ఒక సాధారణ బలవర్ధకౌషధము.

చెడిన ఆరోగ్యమును కూడ చెట్టుటకు కోల్పోయిన శక్తియొక్క పునఃప్రాప్తినిచ్చుటకు.

మరియు

యౌవనము, దాని ఉపయోగముల యొక్కయు సంచయము. కనిపెట్టిన వాక్.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్యవాచస్పతి'

ఉచిత క్యాటలాగుకొరకు అడగండి.

నవరత్నకల్ప ఫార్మసీ

జలంధర్‌సిటీ (ఇండియా)

తన్నుభ సం॥ అధిక భాద్రపద బ॥ 8ర ఏకుర్దశి వ 12-26 శుభ ఉ. 7-47 సా వ 3-40 మొ॥ 5 15 నర్వతి 30 స్యా (అమావాస్య తిథి)

కర్మ ఫలం

పూర్వ జన్మలో ని పాప, పుణ్యముల వలన ఈ జన్మలో పేదరికము లేక సంపదలు లభ్యం కాగలవని భావించడం పెద్ద తప్పు. పూర్వజన్మ పుణ్యం వలన వచ్చేది మంచి బుద్ధి, నిరహంకారము; పూర్వజన్మ పాపం వల్ల వచ్చేది చెడుభావన, చెడ్డపనులు చేయవలెననే ఇచ్ఛ.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 సెప్టెంబరు 15 గురువారము

పార్లమెంటు సభ్యుల ప్రకటన

ఇరువది ముగ్గురు ఆంధ్ర-తెలంగాణప్రాంతాల పార్లమెంటు సభ్యులు హైద్రాబాద్ రాజధానిగా విశాలాంధ్ర యేర్పడాలని కోరుతూ తెనుగు ప్రజలను విడదీస్తే అది తీవ్ర పరిణామాలకు దారి తీయగలదని రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘాన్ని హెచ్చరించినట్లువార్త వెలువడినది. ఈ హెచ్చరికపై సంతకం పెట్టిన వారిలో కొందరు కాంగ్రెసు పార్టీ సభ్యులు కూడ వుండుట విస్మయాన్ని కలిగిస్తున్నది. రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సిఫారసులింకా ప్రచురితం కాలేదు. సదరు పార్లమెంటు సభ్యులు గాలి వార్తలపై ఆధారపడి యీ హెచ్చరిక గావించి యుందురు. ఒక వైపు కాంగ్రెసు అగ్రనాయకులందరు రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సిఫారసులను మనం తుచ తప్పకుండా పాటించవలెనని పదే పదే చెప్పుచుండ మరొక వైపు బాధ్యతగల కాంగ్రెసు వాదులు బజారు వార్తలపై ఆధారపడి ప్రతిపక్షాలతో కలసి హెచ్చరికలు గావించుట ఎంత వరకు సహించదగిన విషయమో కాంగ్రెసు హైకమాండు వారే నిర్ణయించవలసి యున్నది.

ప్రజాభీష్టాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యను పరిష్కరించే సదభిప్రాయంతో ఉన్నతాధికారంగల ఒక సంఘాన్ని నియమించినది. స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను ఈ సంఘానికి తెలియ జేయుటకై కాంగ్రెసు వాదులకు అనుమతి యివ్వబడింది. అయిదు పదిరోజులలో యీ సంఘ సిఫారసులు వెలువడనున్న సమయంలో వెలువడే హెచ్చరికల నుండి కనీసం కాంగ్రెసు వాదులైనా దూరముండుట అవసరం. దేశ శ్రేయస్సు దృష్ట్యా కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని సేకరించి అవలంబించవసున్న చర్యను చులకనగా గ్రోసివేయుటకు వీలుండదు. పురాతన కాంగ్రెసు వాదియైన శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావుగారు కూడ త్వరపడి అనవసర ప్రకటనలు చేయకుండుట మేలు. వారి అధిక ప్రసక్తి వలననే యీనాడు విశాలాంధ్రకు వ్యతిరేకత బయల్దేరిందనుటలో కొంత సత్యముంది.

ఇతర పక్షాల వారు కూడ తమ విమర్శలను హెచ్చరికలను రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సిఫారసులు వెలువడువరకు నిలిపియుంచుట అవసరమేమో! ఇది వారు అవలంబించవలసిన కనీస మర్యాద.

కాంబోడియా యెన్నికలు

కాంబోడియా యెన్నికల ఫలితాలు మిక్కిలి విస్మయాత్మకముగానున్నవి. నూతనంగా యేర్పడిన సోషలిస్టు కమ్యూనిటీపార్టీ పాత పార్టీల నన్నింటిని చిత్తుగా ఓడించి మొత్తం 91 స్థానాలుసంపాదించగలదని యెవ్వరూ ఊహించి యుండలేదు. 1954 లో జెనీవా ఒడంబడిక జరిగిన సమయంలో రాజుగానున్న ప్రిన్స్ నొరడం రాజ్యాన్ని తండ్రికి అప్పగించి తన పార్టీని స్థాపించియుండెను. పూర్వపు పార్టీలు అన్నీ కలసి కూడా యే ఒక్క స్థానాన్ని సంపాదించలేకపోవుట ప్రపంచ చరిత్రలో అపూర్వమైన సంఘటనయని చెప్పవలెను. ఎన్నికలలో అవకతవకలు జరిగినవని ఓడిపోయిన వారు సాంప్రదాయ సిద్ధంగా చెబుతూనే వున్నారు. అందులో కొంత సత్యమున్నదని భావించినా సోషలిస్టు కమ్యూనిటీ పార్టీ బలాన్ని తగ్గించి ఆలోచించుటకు వీలుండదు.

నిర్విరామ సైకిలింగ్ ప్రదర్శకుడు

డా॥ మేల్కోటే పరిశీలన

హైద్రాబాద్, సెప్టెం 14

కార్మికశాఖామంత్రి డా॥జి. ఎస్. మేల్కోటే, ఆర్థికశాఖామంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్‌లు నిన్న విక్టరీ ప్లేగ్రౌండ్సులో నిర్విరామ సైకిలింగ్ ప్రదర్శనం జరుపుకున్న జోసెఫ్ పి. తలవత్ నుచూపించారు.

డా॥ మేల్కోటే పేరే ఒక సైకిల్ మీద తలవత్ కొంత త్రొక్కుతూ ఆతని వల్సు పరీక్షించి నిముషానికి 82 సార్లు కొట్టుకుంటున్నట్లు తెలిపారు. ఆప్రదర్శకుని ఆరోగ్యం ఆశ్చర్యకరంగా ఉందని డా॥ మేల్కోటే అన్నారు. శ్రీ తలవత్‌ను ఆయన పుష్పమాలతో ఆతనికృషిని అభినందించారు.

మేయర్ షహబుద్దీన్ అహ్మద్ ఖాన్ రోజాబాల్మి ఆతని చూచివస్తున్నారు.

132 గంటల నిర్విరామసైకిలింగ్ జరుపుకున్న తలవత్ నేటికిదాచాపు 70 గంటల సైకిలింగ్ పూర్తిచేశాడు. (ఎ-ఎన్-ఎస్)

పాకిస్థాన్‌లో నూనెగనులు

అమెరికన్ కంపెనీతో ఒడంబడిక

కరాచీ, సెప్టెం 14

సింధునదీలోయప్రాంతంలోని పాకిస్థాన సరిహద్దులలోనూనెగనులకుండి నూనెలు తీసే విషయమై పాకిస్థాన్ ప్రభుత్వం ఒక అమెరికా కంపెనీతో ఒడంబడిక చేసుకొంది.

ఎన్.బి. హంట్, సి.ఎల్. హంట్ (టెక్సాస్)లు ఈనూనెగనులకై ఖర్చులలో 75 శాతంలు పాకిస్థాన్‌ప్రభుత్వం 25 శాతంలు భరిస్తుంది. కాగా పాకిస్థాన్‌వంకు మొత్తం 5 మిలియన్‌ల 250 వేల డాలర్లు అవుతుంది.

బళ్లారివద్ద కొత్త చక్కెరఫ్యాక్టరీ

సహకారపద్ధతిపై స్థాపనకు కేంద్రం అంగీకారం

బెంగళూరు, సెప్టెం 14

రోజుకు 600 టన్నుల చెరకునుండి సారంపిండగల శక్తిఉన్న ఒక క్రొత్త పందదారఫ్యాక్టరీని బళ్ళారికి 32 మైళ్ళ దూరానగల కాంప్లిలో తుంగభద్రతీరాన ఏర్పాటుచేయనున్నారని తెలుస్తున్నది.

ఈపందదార ఫ్యాక్టరీకోసం 25 లక్షల అధికారమూలధనాన్ని బళ్ళారికేంద్ర సహకారస్టోర్స్ [లిమిటెడ్] వారు ప్రోగుచేశారు. ఈఫ్యాక్టరీస్థాపనకు మైసూరు ప్రభుత్వం 10 లక్షల వాటా మూలధనాన్ని ఇవ్వడానికి నిశ్చయించింది.

సహకారపద్ధతిపై నడిచే యీపందదారఫ్యాక్టరీ స్థాపించబడుతున్న ప్రాంతంలో ప్రస్తుతం రెండులక్షలటన్నుల చెరకు పండించబడుతున్నది. మూడు నాలుగేళ్ళలో యీచెరకుఉత్పత్తి 3 లక్షల 60 వేలటన్నులు కావచ్చు.

భారతప్రభుత్వం యీపందదారఫ్యాక్టరీస్థాపనకై తుంగభద్రా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

తహసీల్ రికార్డులు దగ్ధం

కొప్పల్‌లో సంఘటన

కొప్పలు, సెప్టెం 14

కొప్పల్ తహసీల్దారు కార్యాలయంలోని రికార్డులు సెప్టెంబర్ 11వ తేదీరాత్రి తగులపెట్టబడినాయి. చాకిదారులు నలుగురినీ పిలిచి తుంటులార్చి ఇతర రికార్డులను కాపాడారు.

ఆఫీసులో రహస్యంగా కొందరెవరో ప్రవేశించి రికార్డులమీద కిరసనాయిలుపోసి తగులపెట్టారని తెలుస్తున్నది.

పోలీసు దర్యాప్తు సాగుతున్నది.

కిరాయదారుల కష్టాలు

కొప్పల్‌లో రెంట్‌కంట్రోలుచట్టం అమలు జరుగుతున్నప్పటికీ కూడా కిరాయదారుల కష్టాలు తప్పలేదని కిరాయదారుల సంఘంద్వారా తెలుస్తున్నది. అనేక కేసులు మున్సిఫ్‌కోర్టులో ఉన్నాయి.

గోవాసుఇండియాకుఅమ్మి పోర్చుగల్ వైదొలగుతుందా?

బెల్గాం, సెప్టెం 14

గోవా సమస్యా పరిష్కారానికి పెద్దఎత్తున అంతర్జాతీయ శక్తులు పనిచేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఢిల్లీ, బంబాయి, లండన్‌లలోగల అభిజ్ఞవర్గాలవారు యీ వార్తలను బలపరుస్తున్నారు. ప్రస్తుత ప్రపంచపరిస్థితులను, ఈనాటి వలస వ్యవస్థధాన్ని గమనించి నిస్పృహాంతర్జాతీయ దృష్టితో గోవాను వదులుకోవలసినదిగా పోర్చుగల్‌మీద అంతర్జాతీయశక్తులు ఒత్తిడి చేస్తున్నవట.

ఇక ఈఒత్తిడికి ఎదురు చెప్పజాలక గోవాను వదులుకోవాలని పోర్చుగీస్ ప్రభుత్వం తలపెడుతున్నదనీ ఒకవేళ అ వదులుకోడం సంభవించి నప్పుడు గౌరవము కాపాడుకోడం కోసం ఇండియానుండి ధనరూపంలో నష్టపరిహారాన్ని పోర్చుగల్ కోరనున్నట్లు యిక్కడికి నమ్మకంగా తెలియ వచ్చినది.

ఈ సందర్భంలోనే బ్రిటన్ మంత్రి నలహాగైకొనవిషయంగా ప్రవర్తించాలో నిర్ణయించుకోవానికే పోర్చుగల్ అధ్యక్షుడు ఫ్రాన్సిస్కో-హిజినో క్రావీరో లోప్స్ అక్టోబర్ 10న లండన్‌వస్తున్నారని జనరల్ లోప్స్ ఇదివరలో గోవాలో అనేకపదవులనునిర్వహించినవ్యక్తి. కావున గోవా విషయం ప్రజలతత్వము అతనికి బాగాఅవగతమే.

సాధారణంగా పోర్చుగల్ అధ్యక్షుడు సాలాజార్ కీలుబొమ్మ అయిన పక్షికి హృదయాంతరాల్లోపోర్చుగల్ ప్రజాస్వామ్యశక్తులంటే అభిమానిస్తాడనీ, ఈనరకే యీ ప్రజాస్వామ్యశక్తులన్నీ గోవాను విడిచిపుచ్చాలనే పోర్చుగల్‌ను కోరిఉన్నాయనీ ఇంకా తెలుస్తున్నది.

గోవానుమన్య కారణంగా నలుగురి పోళ్ళల్లోనుండి పోర్చుగల్ గౌరవాన్ని కాపాడుచేయుటకు వద్దనియే బ్రిటిష్‌ప్రధాని ఈడెన్ పోర్చుగల్ అధ్యక్షుని మందలించనున్నట్లు లండన్‌వర్గాలు అంటున్నాయి. కాబట్టి ప్రపంచంలో ఇండియా స్థానమూ, ప్రపంచంలో నెహరూ ప్రతిష్ఠల దృష్ట్యా గోవాను వదులుకోవాలనే అన్నివర్గాలవారూ పోర్చుగల్‌కు సర్దిచెప్పుతున్నారట.

అంటే ఇక గోవాను ఇండియాకు అమ్మివేయడానికి పోర్చుగల్ తలపెట్టవచ్చు. ఇదేమీ క్రొత్త కాదు. 1947లో నిజాంనవాబు గోవాను కొనదలిచాడు. యీ విషయాన్ని యిటీవల ఒకప్పుడు హయిద్రాబాద్ మాజీ ప్రధాని మీర్జా ఇస్మాయిల్ తెలిపారు. గోవాను 44 కోట్లకు అమ్మాలని పోర్చుగల్ అనుకుంటున్నదట.

(యు-పి-ఐ)

బ్రిటిష్ సాయుధ దళాల పునర్వ్యవస్థీకరణ

లండన్, సెప్టెం 14

బ్రిటిష్ ప్రభుత్వం తనసైనిక శాఖ నంతను పునర్వ్యవస్థీకరించ పూనుకొన్నది.

సైనిక, నౌకాదళ, నావిక దళాలను మొత్తం కలిపివేసి అమెరికాలో జాయింట్ చీఫ్స్‌ఆఫ్ స్టాఫ్ అధ్యక్షుని హోదావలె ఒక హోదాను యేర్పాటుచేయ నిశ్చయించ బడింది.

ఇందువల్ల బ్రిటిష్ ప్రభుత్వము సాయుధదళాల్లో సామర్థ్యాన్ని అధికం చేయడానికి సాయుధ దళాలపై ఖర్చు తగ్గించడానికి ఉద్దేశించింది. (యు. పి. ఐ)

గొంతుపిసికి బాలిక హత్య

రాజకోట, సెప్టెంబర్ 14

పసుపు అను 14 సంవత్సరాలబాలికను ఎవరో గొంతుపిసికి చంపివేశారు. నిన్న ఉదయం ఆమె పడకమీదనుండి లేవకపోయేసరికి వెళ్ళిచూడగా చనిపోయిఉంది. పోలీసు దర్యాప్తు సాగుతున్నది. (యు-పి-ఐ)

రిటైరుచేయబడ్డ ప్రభుత్వోద్యోగులు

సెప్టెంబరు 30 లోగా రిజిస్టరు చేయించుకోవాలి

హయిద్రాబాద్, సెప్టెం 13

హయిద్రాబాద్ ప్రభుత్వ శాఖలలో పదవులనుండి తొలగించబడిన ఉద్యోగులు ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీలో ఇంతవరకు తమపేర్లను రిజిస్టర్ చేయించుకోలేదని, వారి సర్వీసు వివరాలు ఇంతవరకు తెలియజేయబడలేదనీ ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజి ప్రభుత్వదృష్టికి తెచ్చింది. ఇంతేగాక పొరిధాన్యం బాధితులలో- క్రియారిటీ లిస్టులలో- ఇంకనూపేర్లుగలఉద్యోగులు కొంతమంది యితర చోట్లలో కృత్యాన్నాయ ఉద్యోగాలు సంపాదించుకొన్నారు. చేసిన పనికే తిరిగి చేయకుండా ఉండుటకు పై విషయాలన్నీ ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజికి తెలుపుతూండటం అవసరం. ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజి పట్టికలలో తమ పేర్లు లేనట్టి రిటైరు అయిన ఉద్యోగులు ఆ కార్యాలయంలో, అది పని చేయుచోటులలో అనలు సర్టిఫికెట్లు, డిస్చార్జి సర్టిఫికెట్లతోపాటు రిజిస్టరు చేయించుకోవాలని వారికినలహాఇవ్వడమవుతున్నది. ఆతరువాత వారుఉద్యోగంలో నియమించబడేంతవరకు రెండు నెలల కొకసారి తమరిజిస్ట్రేషన్ రెన్యూ చేయించుకోవాలి.

ఉద్యోగంలో నుండి తొలగించబడినవారి పూర్తి వివరాలను ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజికి 1955 సెప్టెంబరు నెలఖరులోగా తెలియజేయవలెనని ప్రభుత్వశాఖలు కోరబడినవి. అయితే పాలా నందర్భాలలో ఈఉద్యోగులు యెక్కడఉన్నదీ తెలియకపోవడంవల్ల వివరాలు అందచేయడం ఆ శాఖలకు సాధ్యంకావడంలేదు. కనుక రిజిస్టరు చేయించుకొనే బాధ్యతఅంతా రిటైరుంచి అయిన ఉద్యోగులపైనే ఉన్నది. 1955 సెప్టెంబరు 30 వ తేదీ లోగా అభ్యర్థులుతమపేర్లను ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీలో రిజిస్టరు చేయించుకోని పక్షంలో ఆ తేదీ దాటిన తరువాత వారికి యి కర్ర ఉద్యోగావకాశాలు కల్పించే విషయం సమాలోచించబడదు.

ఈజిప్టులో సోలారు కుక్కర్ తయారి

ఇండియా చేసుకొన్న ఒడంబడిక

న్యూఢిల్లీ, సెప్టెం 14

ఈజిప్టుప్రభుత్వం ఈజిప్టులోమాత్రమే సోలార్ కుక్కర్‌ను ఉత్పత్తిచేసి ఎగుమతి చేయకుండా ఈజిప్టులోనే ఉపయోగించేటట్లు ఇండియా-ఈజిప్టు దేశాలు ఒడంబడికకువచ్చినవని రాజ్యసభలో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ విద్యాశాఖమంత్రి డా॥ శ్రీ మౌలీచంద్ తెలిపారు. ఈవనికి, ఈ జిప్టు శాస్త్రీయ, పారిశ్రామిక రీసెర్చి భారతీయ కౌన్సిలకు ఎట్టి రాయల్టీనిచెల్లించదని, కాని వచ్చే ఆసియాలోని యితరదేశాలకు అట్టిఅనుమతిని ఇచ్చేటట్టు కౌన్సిలుదేనని ఆయన పేర్కొన్నారు.

దేశంలో 4864 ప్యాసింజరు రైళ్ళు

న్యూఢిల్లీ, సెప్టెం 14

భారతదేశములో ప్రస్తుతం ప్రతిరోజు నడుస్తున్న ప్యాసింజరు రైలు బండ్ల సంఖ్య 4864, వీనిలో 86బండ్లు గత ఆరుమాసాల్లో ఏర్పాటుచేయబడినవి.

ఈ సమాచారాన్ని రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయమందు డిప్యూటీరైల్వేమంత్రి శ్రీ అలగేశన్ తెలిపారు.

ఇండోచైనాపై రష్యా బ్రిటన్ చర్చలు

త్వరలో న్యూయార్కులో

లండన్, సెప్టెం 14

ఇండోచైనా సమస్యపై త్వరలోనే న్యూయార్క్ నగరములో బ్రిటిష్ విదేశాంగమంత్రి హెరాల్డ్ మాక్మిలన్, సోవియట్ విదేశాంగ మంత్రి మాలటోవ్‌లు చర్చించగలరని తెలుస్తున్నది.

వీరిరువురు 1954లో జరిగిన ఇండోచైనా జెనీవా సమావేశానికి అధ్యక్షులు.

ఈ ఇరువురు విదేశాంగమంత్రులు జనరల్ అసెంబ్లీకై న్యూయార్క్ చేరినప్పుడు ఈ చర్చలు సాగుతాయి.

శరీరానికి వెలుపల గుండెగలశిశువు

న్యూఢిల్లీ, సెప్టెం 14

గుండెకాయ కాలేయము శరీరం వెలుపలగల ఒకశిశువుకు ఇవ్వాన్ ఆసుపత్రిలో శస్త్రచికిత్సచేసి సరిచేశారు.

ఈశిశువు గత మంగళవారంఉదయం జన్మించింది, తండ్రి పూనాకు చెందిన ఆపరేషనునిమిత్తం ఆసుపత్రికి తీసుకొనివచ్చాడు. ఆపరేషను జరుగుముందు, ఆతరువాతకూడ శిశువుకుంచి ఆరోగ్యంలోవున్నది. కాని ఆపరేషన్ అనంతరం 10 గంటలుజీవించి చనిపోయింది.

ఆశిశువుండె, కాలేయము శరీరంవెలుపల ఉండేటట్లు ఎట్లుజన్మించిన దనేవిషయమై ఆపరేషన్ చేసిన డా॥ ఇ-పి- భార్గవ వివరిస్తూ ఇట్టిసంభవించడం యిదే మొదటిదన్నారు.

ప్రపంచశాంతికి ఇండియా- బ్రిటన్‌లమైత్రి

అత్యవసరమని బ్రిటిష్ హైకమీషనర్

మాక్‌డోనాల్డు వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 14

ఇండియాలోని బ్రిటిష్ హైకమీషనర్ మాల్కం మాక్‌డోనాల్డు నూతనపదవిని స్వీకరించిన తర్వాత తొలిసారిగా పత్రికావిలేఖరుల సమావేశం జరిపి ప్రాచ్యఖండములో ఇండియా, పశ్చిమఖండంలో బ్రిటన్- ఈ ఉభయదేశాల మధ్య సన్నిహిత సంబంధాలు పరిపోషించబడటం ప్రపంచ శాంతికి అతిముఖ్యమని అన్నారు.

నవభారతదేశాన్ని బ్రిటన్ చాల గౌరవముతో చూస్తుందని, ఇండియా అభివృద్ధిని ఎంతో అభినందిస్తుందని కొనియాడి అంతర్జాతీయ వ్యవహారాలలో ఉభయదేశాలూ భాగస్వాములుగా పనిచేస్తున్నవని బ్రిటిష్ హైకమీషనర్ అన్నారు. "అంతర్జాతీయ వ్యవహారాలలో చాలతరచుగా మనఅభిప్రాయాలు ఏకీభవించడం గణనీయమైనదే" అని ఆయనన్నారు. "మనవిధానాలు చాల అరుదుగా భిన్నిస్తున్నవి. అలాజరిగిన అంత ఎక్కువగా కాదు" అనిచెప్పి ఉభయప్రభుత్వ వైఖరులు భిన్నించిన "సీటో" విషయం ప్రస్తావించారు. ఉభయదేశాల అంతిమాశయం ఒకటే. ఆ ఆశయసాధనకు అవలంబించే పద్ధతులు వేరుకావచ్చు.

కామన్‌వెల్తు దూరు, పశ్చిమ దేశాలమధ్య చాలఅలుకువున వంతెన అని ఆయన అభివర్ణించారు. ఈవంతెన నిర్మాణములో యెక్కువగా పాల్గొనాలని నరిఅయిన స్థితిలో ఉండడానికి ఎక్కువగా పాల్గొన్న ఇరువురు కార్మికులు ఇండియా, బ్రిటన్‌లని ఆయనన్నారు.

శ్రీనెహరూ చేపట్టి ప్రపంచములో మహోన్నత శాంతిపురుషులలో ఒకరని ఆయన నిర్వహించిన గురుతర కార్యాన్ని ప్రపంచమంతా గుర్తించి అభినందించినదని, అంతర్జాతీయ ఉద్రిక్తతను నడలింపజేయడానికి ఆయన ఎడతెగని కృషి చేశారని బ్రిటిష్ హైకమీషనర్ అన్నారు.

గత సంవత్సరం ఇండో చైనాలో శాంతిస్థాపన చాల అవసరమైనప్పుడు ఇండియా, బ్రిటన్‌లు కలిసి జెనీవా సమావేశములో కృషిచేసి వియత్‌నాం లావోస్, కంబోడియాలలో యుద్ధ విరమణకు గామించినవని, ఉభయదేశాల ఈ సహకార సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, అంతర్జాతీయ రంగాల లోకూడ వ్యాపించినవి-

బ్రిటన్ ఇండియాను బలపరిచి, దాని ఆర్థిక నిర్మాణములో తోడ్పడడానికి చాల ఆశక కలుగుతున్నదని మాక్‌డోనాల్డు అన్నారు. ఆగ్నేయాసియా దేశాల అభివృద్ధికై కొలంబో పథకంలో ఉభయదేశాలు చేస్తున్న కృషిని ప్రస్తావించి ఈ సహకారము తొలిదశల్లో కార్యక్రమంపూర్తి అయినతర్వాత కూడ కొనసాగుతుండడనడములో నాకెట్టి సందేహం లేదని ఆయనన్నారు.

ఆసియాలోని రాజకీయ విప్లవాన్ని ప్రస్తావించి మానవవ్యవహారాలకు కొంపొందించడానికి ఆసియా దాస్య విమోచనం గొప్పఅంశమని అన్నారు.

నేడు ఆగ్నేయాసియాలో జాతీయత ఒకముఖ్యమయిన శక్తి అనీ- అది విమోచన శక్తి అనీ- దీనిని గుర్తించశక్తి వంతము చేయడానికి ఇండియా శక్తి వంతము అనదర్శకత గైకొన్నదని అయనన్నారు. ఆసియాప్రజల ఈ అధునాతన భావాలవల్ల బ్రిటన్ చాల సానుభూతిని చూపి ఇండియా, పాకిస్థాన్, సింహళం, బర్మాలకు స్వాతంత్ర్యాలను యిచ్చినదన్నారు. మలయా సింగపూర్ ప్రజలు స్వాతంత్ర్యాన్ని పొందుటములోకూడ సహకరించడానికి బ్రిటిష్ ప్రభుత్వం ప్రయాణం చేసినదనీ-

బ్రిటిష్‌ప్రభుత్వము జెనీవా ఒడంబడికకు కట్టుబడి ఉంటుందని, జెనీవా ఒడంబడిక అనులుజరిగేటట్లు మాక్‌డోనాల్డు అన్నారు.

జెనీవాలో జరిగిన అగ్రరాజ్యాధినేతల సమావేశం దూరప్రాచ్య పరిస్థితి విషయంలోకూడ తోడ్పడినదని, ఇటీవల అమెరికా-చైనా దేశాలు పొరుగు విడుదల విషయమై చేసుకొన్న ఒడంబడిక ప్రోత్సాహకరమైనదని ఆయనన్నారు.

బ్రిటిష్ పత్రికలు ఇండియాను వ్యతిరేకంగా వ్రాయడం బ్రిటిష్ ప్రభుత్వంలేక ప్రజల భావాలను ప్రతిబింబించవని, బ్రిటిష్ ప్రభుత్వం ప్రజలు నవభారతంతో మైత్రి భావంతో ఉన్నారని ఆయనన్నారు.

కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం

కామన్‌వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం త్వరలో జరగకపోయినా కొంతకాలానికి జరుగుతుందని బ్రిటిష్ హైకమీషనర్ అన్నారు.

జర్మన్ ఖైదీల కేసుల పునర్విచారణ

పశ్చిమజర్మనీతో చర్చలో రష్యా అంగీకారం

మాస్కో, సెప్టెం 14

నిన్నటితో ఇక్కడ జరుగుతున్న రష్యా-పశ్చిమజర్మనీ సంప్రతింపులు ముగిసి రష్యాలోని జర్మన్ యుద్ధఖైదీల కేసులను పునర్విచారించి వారిని విడుదల చేయడానికిగాను రష్యా ప్రభుత్వం చర్యలు తీసుకొన అంగీకరించినట్లు తెలిసింది.

నిన్న ఆఖరురోజు చర్చలు ఉభయ ప్రతినిధివర్గాలకు చాల సన్నిహితముగా జరిగాయి. ఈ అంగీకారాన్ని రష్యా తెలిపినందున రష్యా- పశ్చిమ జర్మనీలమధ్య రాయబార సంబంధాలు నెలకొనడానికి మార్గం సుగమమైనట్లే. ముఖ్యంగా యీ సమస్యమీద ఏర్పడిన ప్రతిష్టంభన తొలగినదని అభిజ్ఞవర్గాలు తెలుపుకున్నాయి.

పశ్చిమ జర్మన్ చాన్సెలర్ అడెనౌవర్ యీ వేళనే పాశ్చాత్య బయలుదేరాడు.

సోవియట్ యూనియన్, జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌లమధ్య రాయబార సంబంధాలు ఏర్పడడానికై ఉభయ దేశాలమధ్య ఒడంబడిక నిన్న జి.ఎం.టి. 18 గంటలకు జరిగింది. దీనిపై బుల్గానిన్, అడెనౌవర్‌లు సంతకాలు చేశారు.

అల్జీరియా కమ్యూనిస్టు పార్టీపై నిషేధం

పారిస్, సెప్టెం 14

అల్జీరియా కమ్యూనిస్టుపార్టీని నిషేధిస్తూ ఫ్రెంచిప్రభుత్వం ఫ్రెంచిరిపబ్లిక్ అంతటా అమల్లోకితెస్తూ ఒక ఉత్తర్వు కాపించింది.

వాల్మీకి రామాయణ నవ్యాఖ్యాన వివరణ

బరోడా విశ్వ విద్యాలయ ప్రాచ్య భాషా సంస్థకు 20 వేల గ్రాంటు

బరోడా, సెప్టెం 14

బరోడా ఎం.ఎస్. విశ్వ విద్యాలయం ప్రాచ్యభాషాసంస్థ అధ్యాత్మ వాల్మీకి రామాయణ నవ్యాఖ్యాన వివరణ గ్రంథము తయారుచేయడానికై 1955-56 లో యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ రు. 20 వేల అడ్‌హాక్ గ్రాంటును మంజూరుచేసింది.

బరోడా విశ్వవిద్యాలయ 5 వ వార్షికస్నాతకోత్సవ (అక్టోబర్ 12) ఉపన్యాసం ఇవ్వడానికి భారత ఉపాధ్యక్షుడు డా॥ ఎస్. రాధాకృష్ణన్ అంగీకారం తెలిపారు.

బరోడావద్దగల గోధ్రాకుచెందిన పాలిటీ గోవధను నిషేధిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

బోటుమునిగి 50మంది మృతి

కోనార్క్ (ఫ్రెంచిగినియా), సెప్టెం 14

మహోనానదిమీద నాంగో వా, సౌద్రాయ నీ తీరాలమధ్య ఒక ఫెర్రీ బోటు మునిగి పోయినదున 50 మంది చనిపోయారు.

మొత్తం ఫెర్రీబోటులో 55 మంది ఉన్నారు. 5 గురు మాత్రమే బ్రతికారు.

ఇది ఎగురుచున్న ఎఱ్ఱని గుఱ్ఱపు
చిహ్నముగల బోటు దొరకుతోంది
స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(కంపెనీ సభ్యుల బాధ్యత పరిమితము)
V. 1947

సెంట్రల్ రైల్వే
నాసిక్‌వద్ద సిన్హస్థా జాతర

1955 సెప్టెంబరు 20 నుండి నాసిక్‌వద్దజరిగే సిన్హస్థా జాతరకొరకు రద్దీ తగ్గించేందుకు అవసరమైనన్నిరైళ్లు ప్రత్యేక రైళ్ళనడుపబడును. మామూలు రైళ్ళకుకూడా అదనపుబోగీలు ఏర్పాటుచేయబడుతున్నాయి.

జాతరజరుపే జనంకోసం నాసిక్‌నగరంలో త్రింబక్‌బస్‌స్టాండ్, సెంట్రల్‌బస్‌స్టాండులకద్ద కొత్తసిటీ బుకింగ్ ఆఫీసులు తెరవబడగలవు. సెంట్రల్ బస్‌స్టాండ్‌వద్ద బుకింగ్‌ఆఫీసు అన్నిరోజుల్లో అన్నివేళలయందును; త్రింబక్‌బస్‌స్టాండ్‌వద్దది ఉదయం 8 నుండి రాత్రి 8 వరకును తెరచి ఉండగలవు. దీనికి తోడుగా నాసిక్‌లోగల ప్రస్తుత నగరబుకింగ్‌ఆఫీసు ఎప్పటివలె 9 నుండి 12, 2 నుండి రాత్రి 7 వరకుకాక 24 గంటలు తెరచిఉంటుంది. ఈ సిటీ బుకింగ్‌ఆఫీసుల్లో ఇవ్వబడిన టిక్కెట్లు ఆరోజునగాని లేదా మరునాడుగాని ఉపయోగించ వీలుంటుంది.

సెంట్రల్‌రైల్వేలోని అన్నిస్టేషన్లనుండి నాసిక్‌రోడ్‌స్టేషన్‌కు రెండు సింగిల్ జర్నీరేట్లకు 1, 2, 3 తరగతులకు రిటర్న్‌టిక్కెట్లు ఇవ్వబడుతున్నాయి. సెప్టెంబర్ 30 వరకు యీ టిక్కెట్లు ఇస్తారు. ఇద్దిరోజు రాత్రి 12 గంటలనుండి 15 రోజులలోపల టిక్కెట్లతో తిరిగిరావడానికి వీలుంది.

టిక్కెట్లలో రిటర్న్ ప్రయాణానికినంబంధించిన భాగమందు వివిధ ప్రాంతాలకుగాను చెరకు, అరటి, చేపలుమున్నగు వివిధ చిహ్నాలు వెనుక ప్రక్క- ముద్రింపబడియుంటాయి. తాముతిరిగివెళ్ళేటప్పుడు వివిధల్లోఎక్కాలో ప్రయాణీకులకు తెలియడానికి రిటర్న్ ప్రయాణపు టిక్కెట్లవెనుక ఉండే చిహ్నాలు ఆయారైళ్ళమీదకూడా ఉంటాయి. నాసిక్‌రోడ్‌స్టేషన్, పైన పేర్కొనబడిన ఇతర నగర బుకింగ్ ఆఫీసుల్లో ఇచ్చే టికెట్లు వెనుకకూడా యీ చిహ్నాలుఉంటాయి.

జాతరకువెళ్ళేవారు తిరుగుప్రయాణానికి నాసిక్‌స్టేషన్‌లో టిక్కెట్లు కొనుక్కొనవలసిరంలేకుండా తమ సౌకర్యాలకు బయలుదేరే స్టేషన్‌లోనే కొనుక్కోవలసిందిగా కోరబడుతున్నారు. కలరా నిరోధక టీకాలను యాత్రికులకు నాసిక్‌స్టేషన్‌లో చేయడానికి సివిల్‌అధికారులు ప్రయత్నాలు జరిపారు. కలరాటీకాలు వేయబడినట్లు సర్టిఫికెట్లుకలిగి యాత్రికులకు కొంత ఇబ్బంది, నిలుపుదల కలుగవచ్చు.

కాబట్టి యాత్రికులు బయలుదేరేముందే కలరాటీకాలు వేయించుకోవలసిందిగా కోరబడుతున్నారు. నాసిక్‌రోడ్ స్టేషన్‌కుచేరినపిదప ఇబ్బందికి గురికాకుండా ఉండేందుకు అవిధంగా సర్టిఫికెట్లుకూడా కొంటారు.

నేటి రాత్రి నేటి రాత్రి
సంతోషి వారి
'హాహాహాహాహాహా'
తా॥ రంజన, రాధాకృష్ణన్, మీర్జాముస్రఫ్,
రాయల్ మినర్వా క్రిష్ణ
హైదరాబాదు: సికింద్రాబాదు, హైదరాబాదు.
నేడు 2 ఆటలు:- 6-30, 9-30 Koll
సిల్వర్ స్క్రీన్స్ రిలీజ్.

రెండుసార్లు ఒకే దంపతుల పెండ్లి

లండన్, సెప్టెం 14

200,000పౌనుల బారసత్వపు ఆస్తినం క్రమించిన ఒక 20 ఏండ్ల ఆంగ్లయువతి తమకు పుట్టబోయే శిశువుకు ఈ ఆస్తి సంక్రమించేటట్లు చేయడానికి గాను 21 ఏండ్ల పాకిస్తానీ విద్యార్థి ఆబిద్ మహ్మద్‌షా రెండవసారి వివాహం చేసుకొన్నారు.

వారు గత జనవరిలోనే ముగ్గురిట్ట ప్రకారం లండన్‌లో వివాహం చేసుకొన్నారు. కాని తలిదండ్రులు గతించిన వధువు తమ వివాహాన్ని రహస్యముగా ఉంచిరి. ఆమె బంధువులు ఈ వివాహానికి అభ్యంతరం తెలిపారు. కాని తరువాత ఆమెకు గర్భంరాగా, పుట్టబోయే శిశువుకు ఈ మూస్లింవివాహంద్వారా ఈ ఆస్తి సంక్రమిస్తుందా అనే విషయంలో లాయర్లు సందేహం తెలిపుచ్చగా ఈ దంపతులు గ్రెట్‌నా గ్రేన్‌కు వెళ్ళి రిజిస్ట్రార్ నిర్వహించిన రెండవ వివాహ మహోత్సవాన్ని జరుపుకొన్నారు. (నేషన్)

బిహార్ మంత్రివర్గ రాజీనామా కోర్కె

రెండు బహిరంగసభల్లో తీర్మానాలు

పాట్నా, సెప్టెం 13

గాంధీ మైదానంలో గతరాత్రి రెండు బహిరంగసభలు జరిగి బిహార్ కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలని తీర్మానాలు ఆమోదింపబడ్డాయి.

ఒక బహిరంగసభ పౌరస్వాతంత్ర్యహక్కుల యూనైటెడ్‌ఫ్రంట్ తరపున, రెండవది బిహార్ పి.ఎస్.పి. తరపున జరిగాయి. మొదటిదానికి శ్రీ చాదు సింగ్, రెండోదానికి బిహార్ పి.ఎస్.పి. అధ్యక్షుడు మహా మాయాప్రసాద్ సిన్హా అధ్యక్షతవహించారు.

వరదప్రాంతంలో విమాన ప్రమాదం

కటక్, సెప్టెం 14

కేంద్రాపారా పోలీస్‌స్టేషన్ అనుబంధమైన ప్రాంతంలోని విసి బిల్బత్ వద్ద ఒక విమాన ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. ఈ ప్రాంతమంతా వరదల్లో మునిగిపోయింది.

అనలు యీ విమానం ఎక్కడిదో ఏదో తెలుసుకోవడానికి మనుషులు పంపబడ్డారు.

జాతీయ కార్యవర్గానికి మైసూరు రాష్ట్ర పి. ఎస్. పి. మద్దతు

బెంగుళూరు, సెప్టెం 14

మైసూరురాష్ట్ర పి. ఎస్. పి. ఇక్కడ సమావేశమై రాబోయే లోక్‌సభయాక్షన్ నస్పెండుచేస్తూ జాతీయ కార్యవర్గం తీసుకొన్న చర్యకు బలపరిచి ఒక తీర్మానం చేసింది.

అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో జాతీయ కార్యవర్గ సమావేశం బెంగుళూరులో జరుపవలసిందిగాకూడా యీ రాష్ట్రకమిటీ ఆహ్వానించింది.

వరదల చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14

లోకసభలో దేశమంతటా కల వరదల పరిస్థితినిగూర్చి తన్నిరోధక చర్యలనుగురించి చర్చలు సెప్టెంబర్ 19 న జరుగుతవి.

బస్‌స్టాండుల్లో రేడియో సంగీతం

ఢిల్లీ ప్రయాణీకులకు ప్రభుత్వం కల్పింపదలచిన సౌకర్యం

న్యూఢిల్లీ, సెప్టెం 14

ఢిల్లీలో బస్సులకోసం క్యూల్లో నిలబడిఉండేవారు ఇకమీదట హాయిగా రేడియోసంగీతంవింటూ నిలుచోవచ్చు.

నిన్న రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రవాణాశాఖామంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి ఢిల్లీ బస్సుస్టాండుల్లోనేగాక ఉండే ప్రయాణీకులకోసం రేడియోసెట్లు సప్లయిచేయబడగలవని తెలిపారు.

ప్రయాణీకులు కూర్చోడానికి బెంచీలు ఏర్పాటుచేస్తే బాగుంటుందన్న ఒకసభ్యునిసూచనను నిరాకరిస్తూ అటువంటిఏర్పాటు దేశంలో ఎక్కడా లేదని శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి అన్నారు. బొంబాయిలోకొన్నిచోట్ల బెంచీల ఏర్పాటుఉన్నదికదా అని ఆయన ప్రస్తావించగా శ్రీ శాస్త్రి తాను చూడలేదన్నారు.

బస్సుస్టాండుల చుట్టువట్ల మూత్రశాలలు, ఇతరశాంతిరీసౌకర్యాలఆవశ్యకత్వాన్ని ఒకసభ్యుడుగుర్తుకుతేగా అది మున్సిపల్‌కమిటీకి తెలుపడగలవని మంత్రి జవాబిచ్చారు. (యు పి ఐ)

నందికొండ చీఫ్ ఇంజనీర్
శ్రీజాఫర్‌లీ నియామకానికై సిఫారసు

హయిద్రాబాద్, సెప్టెం 13

నందికొండప్రాజక్టు చీఫ్‌ఇంజనీరుగా హయిద్రాబాదుప్రభుత్వ సూపరింటెండింగ్‌ఇంజనీర్ జాఫర్‌లీని హయిద్రాబాద్, ఆంధ్రప్రభుత్వాలు సంయుక్తంగా సిఫారసు కావించినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రభుత్వానికి ఈ వారంలో నందికొండప్రాజెక్టు సాంకేతికాధికారి కేంద్రంనుండి లభిస్తుంది.

సోవియట్ ప్రజలు
అమెరికా సుప్రీంకోర్టుజడ్జి వివరణ

న్యూయార్కు, సెప్టెం 14

సోవియట్‌ప్రజలు, అమెరికన్లపట్ల స్నేహభావంకలిగి ఉన్నారని యిది నిజమైనభావమేనని అమెరికా సుప్రీంకోర్టు జస్టిస్ విలియం డగ్లస్ తెలిపారు. ఆయన రష్యాలో ఆరువారాలు పర్యటించి ఇక్కడికి చేరారు. తాను రష్యా పర్యటనలో సాధారణప్రజలతో మాట్లాడడానికి ప్రయత్నించానని సోవియట్‌ప్రజలు చాలా అతిథిమర్యాదలు కలవారనీ అమెరికాయందు చాలా అంశాలు తెలుసుకోవాలని కుతూహలం కలిగిఉన్నారని తెలిపారు.

ముఖ్యమంత్రి జాతీయ సహాయనిధి

హైదరాబాద్, సెప్టెం 14

హైదరాబాద్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిచే ఏర్పాటుచేయబడిన జాతీయ సహాయనిధికొరకై ఏర్పాటైన సంఘంలో పనిచేయు మహిళా కార్యకర్తల పేర్లుఇవి:-

శ్రీమతి యల్.యన్. గుప్త[కన్వీనరు] శ్రీమతి విమలాబాయి మేల్కోటే, శ్రీమతి నంగెం లక్ష్మీబాయి, శ్రీమతి ఎ. నహబుద్దీన్ అహమద్, శ్రీమతి హుసేన్ అలీఖాన్, శ్రీమతి బి.వి. ఢాగె.

విశాలాంధ్రకై ఆందోళన జరపండి
23 గురు ఆంధ్ర, తెలంగాణ ఎం. పిల ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెం 14

హైద్రాబాద్ రాజధానిగా విశాలాంధ్ర నిర్మాణమే జరగాలనీఅవకతవక నిపార్సుద్వారా రెండు తెలుగు రాష్ట్రాల నిర్మాణానికి పూనుకుంటే తీవ్ర ఫలితాలు ఎదురుకాగలవనీ రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్‌కు తెలియజేస్తూ ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలకు చెందిన 23 గురు పార్లమెంటు సభ్యులు ఒక ప్రకటన చేశారు.

ఈ 23 మంది పార్లమెంటు సభ్యులు తమ ప్రకటన కనీసం శాస్త్రీయంగానైనా, కేరళరాష్ట్రం, కర్నాటక రాష్ట్రాలు ఏర్పాటు కావాలని ఫజిలీ కమీషన్ సిఫారసు చేసినట్లు తెలుస్తున్నదన్నారు. వీరు హయిద్రాబాద్ విభజించబడి మరాట్వాడా బొంబాయిలోను, కర్నాటకప్రాంతం మైసూరులోను కలుపవలసనీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ముందు ఏర్పాటుకుంధనీ అది విశాలాంధ్ర కావాలో అక్కరలేదో తేల్చుకొని హడావుడిగా ఉంటుందనీ పేర్కొన్నారు.

ఇంకా ఈనిబేధిక అంతిమ స్వరూపం తేల్చలేదు కావున, రాజకీయ విభేదాలను విస్మరించి తెలుగు ప్రజలంతా ముక్తకంఠంతో విశాలాంధ్ర నిర్మాణాన్ని కోరవలసిందిగా ఆంధ్ర, తెలంగాణ ఎం.పిలు తమ ప్రకటనలో నిర్దిష్టపరిచేశారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసినవారిలో బి. రామచంద్రారెడ్డి, సురుమూర్తి, రామజోగయ్యరెడ్డి, పి. ఇతర శాసనసభ్యులు కలరు.

(యు-పి-ఐ-)

బస్సు ప్రమాదంలో ఇరువురి మృతి

బెంగళూరు, సెప్టెం 14

సారాసూర్, మైసూర్ లమధ్య నడిచే ఒక ప్యాసింజరు బస్సు లోడ్డు ప్రక్క ఒక చెట్టుకుఢీకొని ప్రమాదానికి గురైనందున నిన్న ఇరువురు మరణించారు, 18 గురు గాయపడ్డారు.

ఇండియా అమెరికా సంబంధాలు
మెర్సన్ కూపర్ వివరణ

కలకత్తా, సెప్టెం 14

"అమెరికాలో పత్రికలకు సంపూర్ణమైన స్వేచ్ఛఉంది. 'అమెరికాప్రభుత్వాన్ని గూర్చిగాని ప్రపంచంలో మరే దేశాన్ని గూర్చిగాని తాను వ్రాయదలచుకొన్నది వ్రాయవచ్చు. ప్రజల అభిప్రాయాలను వ్రాయవచ్చు" అని భారతదేశంలోని అమెరికా రాయబారి మెర్సన్‌కూపర్ కలకత్తా రోటరీ క్లబ్‌లో మాట్లాడుతూఅన్నారు.

ఒక రోటరియన్ ఇటీవల ఒక అమెరికాపత్రికఅమెరికా-ఇండియా దేశాల స్నేహసంబంధాలను చెడగొట్టవీలైనఉద్దేశాలకి కారణంకాగల ఒక వ్యాసమునామన్ మెర్సన్‌కూపర్ దానికి జవాబిస్తూ ఇలా తెలిపారు:

"అమెరికా, ఇండియాలు అనేక విషయాల్లో ఏకాభిప్రాయానికి రాకపోవచ్చును. అమెరికాలో కొన్నిపత్రికలు ఇండియా విదేశాంగవిధానాన్ని ఇండియాలో కొన్నిపత్రికలు అమెరికా విదేశాంగవిధానాన్ని ఆమోదించకపోవచ్చు. ఇంకమాత్రాన ఆపత్రికల అభిప్రాయాలే సొంతదేశం అభిప్రాయాలని మనం స్వీకరించకూడదు."

రక్షణదళాలకు ఖాదీవాడకం
డా॥ కట్జూ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 14

ప్రస్తుతం రక్షణశాఖకు సద్దగలగుడ్డ నిల్వ పూర్తిఅయినవెంటనే ఖాదీవస్త్రమే పెట్టబడునని రాజ్యసభలో అడగబడిన ప్రశ్నలకు జవాబిస్తూ రక్షణశాఖా మంత్రి డా॥ కైలాస్‌నాథ్ కట్జూ అన్నారు.

ఖాదీ బెడ్‌షీట్లు, టేబిల్‌కవర్లు మున్నగువాటికి ఉపయోగపడినా యీనిపరాలకు పనికిరాదని డా॥ కట్జూఅన్నారు. ఖాదీ మిల్లుబట్ట మన్నికనంతకాలం ఉండదని దరుచుదాన్ని ఉతకాలని, రక్షణశాఖకు అది వీలుకాదని కట్జూఅన్నారు.

7 వ మహత్తర వారము
ఫిలిమ్‌స్థాన్ వారి
"మునీంజీ"
తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరువరాయ్, ప్రాణ్.
దర్శకత్వము:- సుబోధ్ ముఖర్జి.
సంగీతము:- యస్. డి. బర్మన్.
[Trupix.] అశోక్ హైద్రాబాద్.

రేపే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.
నారాయన్ అండ్ కం. వారి
'కనవే కన్‌కండ దైవం'
ఇప్పుడు వెండితెరమీదకు తెలుగు ప్రేక్షకులను ఆనందపరచుటకు వచ్చుచున్నది.
'పతియే ప్రత్యక్ష దైవం'



తా॥ అంజలి- నాగయ్య- లలిత- గణేశన్- ముత్తులక్ష్మి, రామస్వామి.
గేవాకలర్ నృత్యములను మొదటి వర్యాయము చూచి ఆనందించండి.
చిత్రా టాకీస్ -సికింద్రాబాద్.
ఆటల సమయములు:- 3-0, 6-0, 9-30 గం॥
Cima.) రాజశ్రీ రిలీజ్.

రేపే సా॥ 3-30 గం॥ గొప్పవిడుదల
కలకత్తా- ఢిల్లీ- బొంబాయి- పోలవూర్లలో రికార్డుబ్రేక్ చేసినది.

భాగ్యోదయ పిక్చర్స్ వారి
"నవరాత్రి"
తా॥ నిరుపరాయ్, నళిని, నిరంజన్, లలితపవార్, మనహర్‌దేశాయ్.
ప్యాలెస్ కమల్ మనోహర్
హయిద్రాబాదు. హయిద్రాబాదు. సికింద్రాబాదు.
Trupix. మోతి పిక్చర్స్, 148 కింగ్స్‌వే, సికింద్రాబాదు రిలీజ్.

6 వ సంయుక్త వారం
పెండితెరమీదవచ్చిన తెలుగు చిత్రముల రికార్డుల చాల గొప్పది.
సాధనా వారి
'సంతానం'
(తెలుగు)

తారలు:- సావిత్రి, నాగేశ్వరరావు, యన్.వి. రంగారావు, రేలంగి, శ్రీరంజని, చలం, అమర్‌నాథ్.
సాగర్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి
హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
(Cima.) ఆలిండియా ఫిల్మ్ కార్పొరేషన్ రిలీజ్.

రేపే బ్రహ్మాండమైన విడుదల.
ప్యారమౌంట్ టాకీస్, సికింద్రాబాదు.
మనోహర పిక్చర్స్ వారి
మనోహర
(తెలుగు)

తారాగణం:- శివాజీగణేశన్, సదాశివరావు, కన్నాంబ, గిరిజ, టి. ఆర్. రాజకుమారి, మొ॥ వారు.
ఆటల సమయము: 2-30, 6-0 సా॥ 9-0 సా॥
పూర్ణ రిలీజ్.

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోహెర్జ్)

శుక్రవారం, సెప్టెంబర్ 16

ఉ॥ 6-50 *సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె. వా, 7-15 ఎం. నటేశన్, 7-45 గాత్రసంగీతం; 8-00 అం.వా, 8-15 హిం.వా, 8-30 గాత్రసంగీతం, 9-00 *ప్రసార సమాప్తి-

మ॥ 12-30 *నాత్, కవాలీ(భక్తి) 12-50 మ.వా, 1-00 మహిళా సమాజము: వార్తాసమీక్ష, మునిసిపల్ సంస్థలకు శ్రీలే నిర్వహించాలి గోష్ఠి, గీతావళి: ఎన్. జయలక్ష్మి, 1-45 నాదస్వరము (భక్తి), 1-50 తె.వా, 2-00 *ప్రసారసమాప్తి-

3-45 పాఠశాలలకు "వారధి" పాఠశాలసంచిక, వార్తాసమీక్ష, సంగీత శాస్త్రము: మన జాతీయ గీతము, 4-15 *ప్రసారసమాప్తి-

సా॥ 5-30 *గాత్రసంగీతం 6-00 మరాఠీ కార్యక్రమము, 6-30 వాద్య సంగీతం (భక్తి), 6-40 స్థానికప్రకటనలు, 6-45 గ్రామసీమ గీతావళి: ఎన్. జయలక్ష్మి, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ వ్యవసాయ, పశు, ఆరోగ్య విషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు విశేషాలు, 7-43 క.వా, 8-00 కథకుడి సాంఘికవయ్యార్ వీణ (సుదర్శనానుంతి), 9-00 అం.వా, 9-15 ఉ.వా, 9-30 గాత్రసంగీతం 10-30 *ప్రసారసమాప్తి-

వారపేర్ల వ్యాపారరేటు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు (కల్దారు రోడ్లు)

హైద్రాబాద్ 14-9-55

120 శేర్ల వల్లా ఒక్కంటికి

వనుము	200-0-0 215-0-0
పెసుళ్ళు	28-0-0 25-0-0
శెనగపప్పు	37-8-0 40-0-0
పెంబర్లు	40 0-0 42-8-0
పొగాకు	46-0-0 50-0-0
నూకలు	26-0-0 30-0-0
గోధుమపిండి	33-0-0 33-8-0
కందులు పెద్దవి	33-8-0 36-2-0
కందులు చిన్నవి	30-8-0 31-0-0
మినుములు	35-0-0 39-0 0
లంకలు	25-0-0 26-8-0
పెసరలు	24-4-0 33-0-0
బెల్లం	23-0-0 33-0-0
తెల్లజొన్నలు	22-0-0 25-0-0
మిరప కాయలు	100-0-0 170-0-0
ఉల్లిగడ్డ కొత్తది	9-0-0 11-0-0
ఉల్లిగడ్డ పాతది	19-0-0 21-0-0
దింకపండు	20-0-0 30-0-0
కుసుములు	27-8-0
తెల్లనువ్వులు	68-0-0 78-0-0
ఇలాతివలుజేచిన్నది	(నం॥కి) 36-8-0
బోధనశక్కరి (న॥ 1 కి)	88-4 0
ఆముదాలు	30-8-0 31-12-0
పెద్దకందిపప్పు	46 0-0
చిన్న కందిపప్పు	43-8-0 44-0-0
శనగపప్పు	33-0-0 38 0 0
పెసరపప్పు	46-0-0 47-0-0
మినుపప్పు	56-0-0 57-0-0
అంకపిండి	36-8-0

16 శేర్ల మణుము

ధనియాలు	10-0-0 11-8-0
జీలకర్ర	4-8-0 6-0-0

12 శేర్ల మణుము

అల్లం	3-8-0 4-8-0
ఉల్లిగడ్డ	2-8-0 4-0-0
పసుపు-నూనె	10-4-0

40 శేర్ల మణుము

నెయ్యి	95-0-0 115-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరకు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు

పద్మముద్రాల రాఘులు గారి చంద్రయ్య దుకాణం సిద్దంబర్ బజారు- హైద, టెలిఫోన్ నెం. 4890

హైద్రాబాద్, సెప్టెంబర్ 14

బంగారము- (మూన) 1తు॥	91-10-0
అశోక చీర	95-0-0
పవరను-	61-8-0
వెండి-	100 తు॥కి 164-0-0
చిల్లర	1 తు॥ 1-10-0

గ్రామ వార్తలు

ఆజంజాహీ మిల్లు కార్మికుల సంఘం

వరంగల్, సెప్టెం 9

నేటి ముఖ్యాన్నము 3-30 గంటలకు పబ్లిసిటీ మైదానములో శ్రీ కె. సుదర్శనంగారి అధ్యక్షతన ఆజంజాహీ మిల్లు కార్మికులసంఘ సమావేశము జరుపబడెను.

అధ్యక్షులు శ్రీ కె. సుదర్శన్ గారు సభ్యులనుద్దేశిస్తూ ప్రస్తుతం బట్టలమిల్లు కార్మికులు క్లిష్టపరిస్థితులను కాంతియుతంగా యెదుర్కోవలసినది. కార్మికులంతా హృదయపూర్వకంగా సహకరించి "యూనియన్"ను చేరవలసినదిగా యుండాలని ఉద్బోధించిరి. నూతన కార్యవర్గ జాబితా సభ్యులు కార్మికులుముందు చదివి వినిపించి ఒక్కొక్కరిని పరిచయము చేయించిరి.

పిమ్మట యూనియన్ ఎదుర్కొబోతున్న క్లిష్టపరిస్థితులు కరువుభత్యం నస్సెంసు చేయబడిన కార్మికుల విషయం, యూనియన్ దాదాపు 1600 అన్న, యూనియన్ జరిపిన మేనేజ్‌మెంటుతో సంబంధాల తెగదెంపులు అవటం వీనన్నిటిని సక్రమంగా దట్టి నమ్మకంగా పరిష్కరించుకొనే బాధ్యత కార్మికులపైనుండని కార్మికులదృష్టికి తెచ్చారు, గతంలో కరువు భత్యం విషయం, యూనియన్ మరియు మేనేజ్‌మెంటువద్ద జరిగిన అగ్రిమెంటు వివరములను కార్మికులముందు చదివి వినిపించిరి.

ప్రస్తుతం రెండుమాసాయలు తగ్గించడమనుకుంటి తీవ్రనిరసన తెలుపవలసి రావలసినదిగా సభ్యులంతా అంగీకరించిరి.

నస్సెంసు చేయబడిన కార్మికులు అంతా కార్మికుల శ్రేయస్సుకొరకు ముందడుగువేసి నష్టపడినారని అట్టి నష్టములకై సహాయపడుటకు చేయూత నివ్వగలరని ఆశించిరి.

(ఆచార్య)

జిల్లా ఇన్‌కంటాక్స్ కార్యాలయ స్థాపన

ఖమ్మం, సెప్టెం 14

హైద్రాబాద్ డివిజన్ ఇన్‌కంటాక్స్ కమీషనర్ శ్రీ డి.ఎన్. మిశ్రా ఖమ్మంలో జిల్లా ఇన్‌కంటాక్స్ కార్యాలయాన్ని తెరచారు.

ఇన్‌కంటాక్స్ అధికారి, వ్యాపారస్తులు, ఆడిటర్లు, ఇన్‌కంటాక్స్ ప్రాక్టీషనర్లు కమీషనర్‌ను స్వాగతించారు.

కేంద్రంతో శ్రీ మిశ్రా పత్రవ్యవహారంనడిపి ఖమ్మంకు ప్రత్యేకంగా ఇన్‌కంటాక్స్ ఆఫీసును మంజూరీ పొందిన విషయం అసిస్టెంట్ కమీషనర్ తమ ప్రసంగంలో తెలిపారు. వ్యాపారస్తులు నత్రైన ఆదాయాన్ని తెలిపి పన్నుకట్టి డిపార్టుమెంటుతో సహకరించాలనిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ డి.ఎన్. మిశ్రా మాట్లాడుతూ వ్యాపారస్తులపట్ల మర్యాద, నిజాయితీలతో ఉద్యోగులు పనిచేయాలని కోరారు. ప్రభుత్వాధిక స్థోపతన పెంపొందించేందుకు నత్రైన పన్నులు కట్టి తోడ్పడాలని ఆయన వ్యాపారస్తులను కోరారు.

వర్తక సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. అక్షయలింగం ఉపన్యసించారు.

విందుతో సమావేశం ముగిసింది.

(ఎ-ఎన్-ఎస్-)

ఇల్లెందు పురపాలక సంఘం

ఇల్లెందు, సెప్టెంబరు 10

ఇల్లెందు పురపాలకసంఘ అత్యవసర సమావేశంలో పారిశుద్ధ్య పనుల మొరంరోడ్ వేయించుటకు రు. 2310 కలాస్‌బస్తీలోని బుగ్గపు రోడ్ బాగు కట్టించుటకు రు. 1550 లోకల్‌ఫండ్ బిల్డింగ్ రిపేరింగ్‌లకు రు. 275 లోకల్ యింజనీరు ఎస్టిమేట్స్ ప్రకారం మంజూరీ చేయబడినవి.

రు. 3'0 లు సానరుభుత్వ కొరకు శాంక్షన్ చేస్తూ, బకాయిపన్ను ప్రజలు వసూలు చేయుటకు గాను తాత్కాలికంగా, ఒక బిల్లు కలెక్టరును నియమించుట జరిగినది.

(మా. వి)

షహబాద్ మునిసిపల్ కమిటీ

షహబాద్, సెప్టెం 14

షహబాద్ మున్సిపల్ కమిషనర్ అధ్యక్షులుగా కొండాసిద్దప్ప, ఉపాధ్యక్షులుగా ఎం. నదాసంకన్‌లు ఎన్నుకోబడ్డారు.

ఆజంజాహీ మిల్లువర్కర్ల యూనియన్ కార్యవర్గం

వరంగల్, సెప్టెం 14

వరంగల్లులోని ఆజంజాహీ మిల్లు వర్కర్ల యూనియన్ కార్యవర్గానికి యీదినువారు అధ్యక్షులు శ్రీ సుదర్శన్‌చే నామినేట్ చేయబడ్డారు:-

కె. సుదర్శన్ [అధ్యక్షులు], ఎం. రామస్వామి [ఉపాధ్యక్షులు], వి. గోవిందరావు [ప్రధాన కార్యదర్శి], వి. నారాయణ్ (సంయుక్త కార్యదర్శి), కె. వరాంక్ [కోశాధికారి], వి. రామచంద్రం, ఎం. వీరయ్య [ఆర్గనైజర్లు], జి. కొమరెల్లి, జి. చక్రపాణి, ఎం. రాజలింగం, కాలారాం, చేరాలు రాజమౌళి, వీరభద్రయ్య, పార్వతి బుచ్చయ్య, బుచ్చిరాములు (సభ్యులు)

నర్సుకానిపేట గ్రామ పంచాయితీ ఎన్నికలు

కోడంగల్, సెప్టెం 10

నర్సుకానిపేటలో గ్రామంకోడంగల్ తాలూకాలో దీనిది. ఇక్కడి గ్రామ పంచాయితీ ఎన్నికలలో పోటీలేకుండ మొత్తంనభ్యులు కాంగ్రెస్‌వారేఎన్నుకోబడిరి. అధ్యక్షుని ఎన్నిక కొరకు సెప్టెంబరు 8 వ తేదీన తహసీల్దారు గారి అధ్యక్షతన సమావేశంజరిగినది. శ్రీ అమ్మచట్ల రాంరెడ్డిగారు అధ్యక్షులుగా యెన్నుకోబడిరి.

మెటుపల్లి వినాయక నవరాత్రి మహోత్సవం

మెటుపల్లి, సెప్టెం 10

మెటుపల్లి గ్రామ పౌరుల ద్వారా ప్రతిసంవత్సరం జరుపబడు వినాయక నవరాత్ర మహోత్సవ చందాదారులందరు శ్రీ దాసరిరెడ్డి సర్వయ్యగారి అధ్యక్షతన శ్రీ చిలకంటి లింగాం కయ్యగారి దుకాణములో సెప్టెంబర్ 2వ తేదీన సమావేశమై ఈ సంవత్సరము జరుపబడే ఉత్సవమునకు దిగువ కార్యవర్గమును ఏకాభిప్రాయముతో ఏర్పాటు చేసిరి.

అధ్యక్షులు శ్రీ రేగళ్ళ నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ పాపుబుచ్చిరాజు, కార్యదర్శి శ్రీ పాపట్టి బుచ్చిరాజు, సహాయకార్యదర్శి శ్రీ రేగుంట కనకయ్య, కోశాధికారి శ్రీ చిలకంటి రాజం, పన్నెండుమంది సభ్యులు ఎన్నుకోబడిరి.

నవాబుపేట గ్రంథాలయం

నవాబుపేట, సెప్టెం 10

జనగాము తాలూకా నవాబుపేట గ్రామము శ్రీ కోదండరామ గ్రంథాలయ ద్వితీయ వార్షికోత్సవము నేడు జరుగనున్నట్లు గ్రంథాలయ కార్యదర్శి వారే 6-9-55 నాటి 'గోలకొండ' పత్రికలో ప్రకటించబడెను. కాని కొన్ని అనివార్యకారణాలవలన వార్షికోత్సవ తేదీ 24-9-55 శనివారం నాటికి పొడిగించబడినది. కార్యక్రమములో మార్పు లేదు.

ఖమ్మంలో పాట్నా నేత్రచికిత్సకులు

ఖమ్మం, సెప్టెం 13

పాట్నాలోని పత్రిక్ దాతనమిత్రికి చెందిన డా॥ ఆర్. డి కర్ణ ఇక్కడ దాదాపు 900 మందికి కండ్ల రోగాలు బాగుచేశారు. 150 మందికి కంటిఆపరేషన్లు జరిపారు కూడా. ఈ ఆపరేషన్ల నాయన మరో 4, 5 రోజులమాత్రమే జరుపుకొని, చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా నేత్రచికిత్సకు ప్రజలు వస్తున్నారు.

నేత్రచికిత్సకై వోయిదాలక యీయన తన ఇతర పేషంటులవద్దనుండి మల్లన్న సత్రంనుండి మర్చంట్స్ అసోసియేషన్ కార్యాలయానికి మారారు.

ఒరిస్సా అసెంబ్లీ తిరిగివాయిదా

భువనేశ్వర్, సెప్టెం 14

ఒరిస్సా శాసనసభ నిన్నటివారము రోజుల వాయిదా అనంతరం సమావేశమై వరదల ఉధృతంపుష్పాన్ తిరిగి అక్టోబరు 3వ వాయిదా పడింది.

గ్రంథాలయ స్థాపన

పాలకుర్తి, సెప్టెం 14

జాతీయ విస్తరణ సర్వీసు బ్లాకులోని నందిగామ గ్రామంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయబడింది.

స్థానికవార్తలు

రెవెన్యూ మంత్రి కె.వి. రంగారెడ్డిగారు నల్లగొండజిల్లా పర్యటనకు సెప్టెంబర్ 17 వ తేదీకన్నా ముందే రాత్రి తిరిగి హైదరాబాద్‌కు వస్తారు. (ఎ-ఎన్-ఎస్)

విద్యార్థి సహాయకానిధికోసం మహిళాశాలల నాల్గవ సంవత్సరపు (సైన్సు) విద్యార్థినులు 16 వ తేదీన ఒక గానసభ జరుపుతున్నారు. స్త్రీలకుమాత్రమే టిక్కెట్లపై ప్రవేశముండును.

ఆంధ్రసారస్వత పరిషత్తు ఆధ్వర్యాన కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయములో 17వతేదీ శనివారము సాయంత్రం దిరంజీవి బాలగాంధర్వ గీతాశ్లోక పఠన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు సెప్టెంబరు 18 ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఇండో- మిడిల్‌ఈస్టు సాంస్కృతిక విద్యాతరగతులసంస్థ ప్రారంభసభకు కోఠీనిజాంకళాశాల సాంఘికజాగ్ హాలులో ప్రారంభోత్సవంచేస్తారు.

జిల్లాలో పనిచేస్తున్న ఆసిస్టెంట్ పబ్లిసిటీఆఫీసరులు, కమ్యూనిటీ ప్రాజెక్టులోని మెడికల్ఆఫీసరుల సమావేశం పబ్లిసిటీడైరెక్టరు కార్యాలయమందు ఆరోగ్యశాఖ మంత్రి నవాబ్ మొహిదీనవాజ్ జంగ్ అధ్యక్షతన 23, 24 తేదీలలో జరుగును.

రైల్వే పరికరాల కమిటీ సభ్యులు హైద్రాబాద్‌కు యీ నెల 27 వ తేదీన రానున్నారు.

నాంపల్లిలో క్రొత్తగా పార్కు

మేయర్ షహబుద్దీఖాన్ ప్రారంభోత్సవం

హైద్రాబాద్, సెప్టెం 14

నాంపల్లిలో ఆదివారం నాడు జరుగబోవు ప్రజాసీకం సమక్షంలో హైద్రాబాద్ మేయర్ షహబుద్దీఖాన్ అహ్మద్‌ఖాన్ ఒకముస్సలీపార్కును ప్రారంభోత్సవం జరిపారు. ఈ పార్కులో ఒక బాస్కెట్‌బాల్ కోర్టు, పాలల కేంద్రం ఉన్నాయి.

మేయర్ షహబుద్దీఖాన్ ప్రసంగిస్తూ కార్పొరేషన్ వారు ప్రజల సౌకర్యాలు కలుగజేయడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని పౌరశక్తిని అలవర్చుకోవలసిందిగా ప్రజలకవసరమని అన్నారు.

ఈ పార్కు ప్రారంభోత్సవానికి ఆరోగ్యశాఖ మంత్రి నవాబ్ మొహిదీ నవాజ్‌జంగ్ అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగిస్తూ ఆరోగ్యానికి పార్కుల ఆవశ్యకతను తెల్లపిస్తూ ఒక ఆరోగ్య ప్రాంతాన్ని కూడుచేసి పార్కుగా మార్చిన నాంపల్లి ప్రజలకృషిని అభినందించారు. వీలున్న ప్రాంతాలన్నింటిని ఇలా పార్కులుగానూ, ఆటస్థలాలుగానూ మార్చవలసిందిగా కార్పొరేషన్, సి. ఐ. బి. లను ఆయన కోరారు.

నాంపల్లి ప్రాంతపు కార్పొరేటర్ శ్రీ రాజేశ్వరప్రసాద్ మేయర్ మహబుద్దీఖాన్‌ను పార్కుప్రారంభోత్సవం జరుపవలసిందిగా కోరారు. కార్యక్రమ అల్పాహార విందు జరిగింది.

(ఎ- ఎన్ ఎస్-)

వరంగల్ చేనేతసహకారసంఘ ఎన్నికలు

వరంగల్, సెప్టెం 13

వరంగల్ చేనేత సహకార సంఘ ఎన్నికల సమాసభ దందా ఆయిల్ మిల్స్, వరంగల్ ఆవరణలో 26-9-1955 నాటి మధ్యాహ్నం రెండు గంటలకు జరుపబడుటకు నిర్ణయించబడినది.

మహాసభ సందర్భమున వరగ్రామస్థులకు సభ్యులకు 26-9-1955 నాటి రాత్రి భోజనవసతులుకూడా ఏర్పరచబడినట్లు తెలుస్తున్నది.

మహాసభకు తీర్మానములు పంపువారు 20-9-1955 తేదీలోగా పంపవలసిన కార్యక్రమాలు తెలియజేస్తున్నారు.

లెబనాన్ ప్రధాని రాజీనామా

బీరూట్, సెప్టెం 14

లెబనాన్ ప్రధాని సమీసోల్ నిన్న రాజీనామాయిచ్చారు.

గ్రామ పెద్ద ఉదారత

భూమి పురః పంపిణీలోవచ్చిన కొద్ది భూమి స్వీకారం

హుజూరాబాదు, సెప్టెం 14

కోరాపుట్టిజిల్లా దంతుపడర్డల ఒక గ్రామదాన గ్రామంలోని ఆచార్య వినోబాభావే శిబిరంలోకి ఇక్కడనే చేరిన వార్తాప్రకారం ప్రతికటుంబంలోనూగల సభ్యులసంఖ్య ననుసరించి భూమి పురః పంపిణీ చేయబడినప్పుడు అంతకుముందు 180 ఎకరాల భూమి గల గ్రామ పెద్ద రాబోయే 7 ఎకరాల భూమిమాత్రమే వచ్చింది.

అకడు ఆ బాటాను ఆమోదించదమేగాక, గ్రామప్రజలు మరో ఐదు ఎకరాలను తీసుకొనుమనుకోరగా నిరాకరించాడు. "నేను ఇంతకంటె ఎక్కువ తీసుకొనను. నేను గ్రామపెద్దను. అందువలన మీ అందరికీ అవసరమైన ఆహారాన్ని ముందుఇచ్చి తరువాతనే నేను తీసుకోవాలి" అన్నాడు. వినోబాజీ ఆయనకు సర్టిఫికెట్లు యిచ్చివర్షాకు చాలసంతోషంగా స్వీకరించారు.

(యు-పి-ఐ)

బాలగాంధీచే గీతాశ్లోక పఠనము

హయిద్రాబాద్, సెప్టెం 14

"బాలగాంధీ" అని కీర్తిగాంచిన ఆరు సంవత్సరాల బాలకుడైన విశ్వనాథగాంధీ (వయస్సు చేసిన శ్రీ జి. యల్. రెడ్డిగారి మనుమడు) చేత భగవద్గీతా పఠనము 17-9-55 శనివారము సాయంకాలము 6 గంటలకు కృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయమున ఏర్పాటు చేయబడింది.

ఈ సభకు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు అధ్యక్షత వహిస్తారు.

70 ఉద్యోగాలకు 11000 దరఖాస్తులు

అహ్మదాబాద్, సెప్టెం 13

రాష్ట్రప్రభుత్వం ఇటీవల అసిస్టెంట్ జిల్లా సహకార ఉద్యోగుల పదవులు 70 కి ప్రకటన చేయగా 11,000 మంది దరఖాస్తులు పంపించారు. దీనికి కనీసయోగ్యత మెట్రిక్యులేషన్.

5 ఫ్యాక్టరీలు దగ్ధం

కంబర్లాండ్ [కోడోదేవి] సెప్టెంబరు 14

బ్లాక్ స్టోన్ నదిపై ఉన్న నగల ఫ్యాక్టరీలు మొత్తం రాత్రి పూర్తిగా అగ్నికాహుతి అయిపోయాయి. దీనివల్ల విపరీతనష్టం దాదాపు 50 లక్షల డాలర్లు తిండగలదని, అంచనా వేయబడింది.

విద్యార్జనకు తోడుగా ధనార్జన

భద్రావతిలోని విద్యార్థుల సముచిత నిర్ణయం

బెంకటాపూర్, సెప్టెం 14

భద్రావతిలోని సిల్వర్ జూబిలీ హైస్కూలు విద్యార్థులు భద్రావతిలోని మైనారు ఇనుము, ఉక్కు పరిశ్రమలో దు, 2500 మీలువగల కాయకష్టాన్ని చేయడానికి ఒప్పందం జరుపుకున్నారు.

'చదువుకుంటూనే ఆర్జించు' అనే సిద్ధాంతాన్ని అనుసరించి రాష్ట్రప్రభుత్వం యీ యేడాది అమలుజరిపిన అనేకవిద్యానవకరణల్లో ఇదికూడ.

ఈ హైస్కూలులోని 600 విద్యార్థులు 12 జట్లుగా కొందరుటీచర్లనాయకత్వాన ఏర్పడ్డారు. ప్రతి జట్టు తమ యంపూట ఫ్యాక్టరీకివెళ్ళి 2 గంటలు పనిచేస్తుంటుంది. పనుప్రకారం యీ జట్లు పనిచేస్తాయి. (యు-పి-ఐ)

డా॥ కె. ఐ. సింగ్

ఖాట్మండు, సెప్టెం 14

నేపాల్ రాజు క్షమాభిక్ష పొందిన నేపాల్ విప్లవ నాయకుడు డా॥ కె. ఐ. సింగ్ నిన్న ఖాట్మండు చేరాడు. అకడు యు. పి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ తాను కమ్యూనిజం ప్రచారం చేయడానికై నా మండి రాలేదన్న విశ్వాసపాత్రంగా నేపాల్ రాజుకిందపనిచేస్తానని నేపాల్‌లో రాజరికమే మంచిదని భావిస్తున్నానని తెలిపాడు.

ఇండియాలో అకడు 40 సంవత్సరాలు పాడు. ఇండియాపట్ల తనకు స్నేహభావం ఉందనుకూడా అకడన్నాడు. ఒక నెలవరకు అకడు ఏ రాజకీయపక్షంలోను చేరదలచుకోలేదు.

ఉత్తమనటనకు ఉపవాసం?

కర్నూలు, సెప్టెం 14

ఒక భక్తిరసమైన భారతీయ నాటకంలో నాయిక పాత్రను నిర్వహించవలసియున్న శ్రీమతి బాలచిత్రాణి అనే భారత మహిళ మూడువారాల నిరాహార దీక్షను పూనింది, ఆనాటకం పూర్తిఅయ్యేవరకూ ఆమె ఆహారాన్ని గైకొనదు.

ఈ విధంగా మాత్రమే ఆ పాత్రకు కావలసిన ఆధ్యాత్మికశక్తి తాను పొందగలుగుతానని ఆమె భావించింది.

ఈ నాటకంవలన వచ్చే లాభమంతా దక్షిణాఫ్రికా ఏకైక తమిళ వార్తా పత్రిక "తమిళమణి"కి యివ్వబడుతుంది. ఈ పత్రిక సంపాదకుడయిన ఎస్.ఎం. పిళ్ళై ఈ నాటకానికి కర్త. అతడే నాయక పాత్రను నిర్వహిస్తున్నాడు- (పేషన్)

పత్రికా ప్రకటన

హిమాయత్ సాగర్ జలాశయంలో అక్టోబరు 1955 నుండి సెప్టెంబరు 1956 దివర వరకు చేపలుపట్టు అధికారమును కోరుచున్నవారం 29-9-55 వ తేదీ మధ్యాహ్నం 2 గం. లకు మత్స్యశాఖ కార్యాలయములో (హుసేన్‌సాగర్ కట్టవద్ద) పాల్గొన వచ్చును. తేదీ 23-9-55 సాయంత్రం గం. 4-30 వరకు నీలిచేయబడిన టెండర్లుకూడా అంగీకరించబడును. పైమామూలియున్ను కార్యాలయ సమయములందు కావలసిన విషయములకు కోరువారు పొందవచ్చును.

(సం.) మత్స్యశాఖాధికారి

హైద్రాబాద్ పురపాలక సంఘం

హైద్రాబాద్ పురపాలక సంఘహాలులో 16-9-1955 తేది సా॥ 5-0 గంటలకు జరుగనున్న హైద్రాబాద్ పురపాలక సమావేశమందు ఈ క్రింది విషయములుకూడా చర్చించబడును.

(21) స్టాండింగ్ కమిటీ తీర్మానము:- చీఫ్ ఇంజినీర్ వెహికిల్స్ పథకంలో మార్పు విషయమై:

[22] " " 1955-56 సంవత్సరములో జరుగనున్న పబ్లిక్‌వర్కు విషయమై శ్రీ కేశవ ప్రసాద్ మిశ్రా ప్రతిపాదన.

[23] " " పేకమీషన్ రికమెండేషన్స్‌వల్ల హెచ్చించబడిన వేతనము తాలూకు బకాయి వేతనము యివ్వవలసినదిగా శ్రీ బాలరాజ్, కంపౌండర్ మునిసిపల్ డిస్పెన్సరీ, పెట్టుకొన్న దరఖాస్తు గురించి.

[24] 1955 సం॥ జులై నెల తాలూకు హైదరాబాదు పురపాలక సంఘ తీర్మానములమీద తీసుకొన్నచర్యను గురించిన స్టేటుమెంటు విషయమై.

సం॥ బి. ఆర్. కపూర్
పురపాలక కార్యదర్శి తరఫున.

శిరోజముల మృదుత్వమునకు
అందమునకు
స్వస్తిక్ పెఫ్యూమ్డ్ కేస్టరు ఆయిల్‌నే ఉపయోగించండి.
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్,
బొంబాయి.

నేడే 6-30 గం॥ బ్రహ్మాండమైన విడుదల.

ప్రపంచమైన గంగ ఎక్కడ ఉద్భవించినది? బలిచక్రవర్తి పాతాళమునకు ఎందుకు పోవలసివచ్చినది?

శ్రీ మహావిష్ణు వామనావతారము ఎందుకు ఎత్తవలసివచ్చినది?

బాంబె ఫిలిమ్ ప్రొడక్షన్స్ వారి

వామనావతార్

(బలిచక్రవర్తి కథ)

తా॥ నిరువరాయ్, త్రిలోకకపూర్, సప్రూ, ప్రవీణకుమార్, బిపిన్‌గుప్త, రూపలక్ష్మి, యశోధరకట్జు.

దర్శకత్వం:- రామన్. బి. దేశాయ్. సంగీతము:- అవినాష్ వ్యాస్.

పాటలు:- ప్రదీప్. లిరిక్స్:- నేపాలి.

ఒకే పర్యాయము:

ప్రభాత్ ★ ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

[Trupix.] జగత్ పిక్చర్స్ విడుదల.

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.